1st Year Happy Work Anniversary.

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

Good for Health Best for Readers THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 272 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 15 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 272 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 15 September 2025 PAGES : 8 PRICE : 3/-

## దేశ వ్యతిరేక శక్తులను కాంగ్రెస్ రక్షిస్తోంది..



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 14)

ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం అస్సాం లో పర్యటించారు. దరంగ్ జిల్లాలో బహిరంగ సభలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు చేశారు. '1962లో చైనాతో యుద్ధం తర్వాత అప్పుడు ప్రధానిగా ఉన్న నెహ్రూ ఈశాన్య ప్రాంత ప్రజలకు చేసిన గాయాలు నేటికీ మానిపోలేదు. ప్రస్తుత తరం కాంగ్రెస్ ఆ గాయాలపై ఇప్పటికీ ఉప్పు చల్లుతుంది' అని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత్‌పై వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టిందని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా ఇది బయటపడిందన్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను మన సైన్యం మట్టుబెట్టిందన్నారు. కానీ, హస్తం పార్టీ మాత్రం మన సైన్యానికి కాకుండా దాయాది దేశంలోని సైన్యానికి మద్దతిస్తోందన్నారు. పాక్ అబద్ధాలు కాంగ్రెస్ అజెండాలుగా మారుతున్నాయన్నారు. ప్రస్తుతం ఆక్రమణదారులకు, దేశ వ్యతిరేకులకు ఆ పార్టీ రక్షణ కవచంగా మారిందంటూ.. వారితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. 'నేను శివభక్తుడిని. మీరు నన్ను ఎంత తిట్టినా.. శివుడిలా విషాన్ని గొంతులోనే దాచుకుంటా. కానీ, ఎవరికైనా అవమానం జరిగితే మాత్రం తట్టుకోలేను. గాయకుడు భూపెన్ హజారికాకు భారతరత్న ఇవ్వడం మంచి నిర్ణయమా కాదా? కానీ ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించినందుకు కాంగ్రెస్ పార్టీ అవమానించింది' అని మోదీ అన్నారు. -మిగతా 2లో

## మణిపూర్‌లో ప్రధాని పర్యటన ఆ రాష్ట్ర ప్రజలను అవమానించడమే

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 14)

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మణిపుర్ పర్యటనను కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. జాతుల మధ్య హింస చెలరేగిన ఎన్నో రోజుల తర్వాత మోదీ మణిపుర్‌లో పర్యటించడం ఆ రాష్ట్ర ప్రజలను అవమానించడమే అని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. మోదీ తనకు తానుగా స్వాగత వేడుకను నిర్వహించుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి, భద్రతలు కాపాడాల్సిన బాధ్యత భాజపాదేనని, దాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని గుర్తు చేశారు. '864 రోజుల హింసలో 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 6,700 మంది నిరాశ్రయులయ్యారు. 1,500 మందికిపైగా గాయపడ్డారు. అప్పటినుంచి మీరు 46 విదేశీ పర్యటించారు. కానీ మీకు సొంత పౌరులతో మాట్లాడి -మిగతా 2లో



## మహిళా సాధికారత కమిటీ సదస్సులో ఫలవంతమైన చర్చలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 14)

చట్టసభల మహిళా సాధికారత కమిటీ జాతీయ సదస్సులో మొదటి రోజు ఫలవంతమైన చర్చలు జరిగాయని, ప్రారంభోత్సవం అనంతరం రెండు అంశాలపై చర్చించామని మహిళా సాధికారత పార్లమెంటరీ కమిటీ ఛైర్ పర్సన్ పురందేశ్వరి తెలిపారు. కేంద్రంతో పాటు వివిధ రాష్ట్రాలలో మహిళల కోసం కేటాయిస్తున్న నిధుల వినియోగం, డిజిటల్ సాంకేతికత పరిజ్ఞానాన్ని -మిగతా 2లో

## జగన్ అసెంబ్లీకి వస్తే.. అన్నీ అర్థమయ్యేలా చెబుతాం: మంత్రి గొట్టిపాటి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 14)

సీఎం చంద్రబాబు విప్లవాత్మక సంస్కరణలు తెస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పీపీపీ విధానంలో వైద్యకళాశాలలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజలకు, రాష్ట్రానికి నష్టం చేసే చర్యలను ఉపేక్షించబోమని చెప్పారు. లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు మంచి జరుగుతుంటే జగన్ ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. ఆయన అసెంబ్లీకి వస్తే.. అన్ని విషయాలు అర్థమయ్యేలా చెబుతామన్నారు.

## యుద్ధాలు మా పని కాదు.. ట్రంప్‌కు గట్టిగా బదులిచ్చిన చైనా

చైనాపై 100 శాతం టారిఫ్ విధించాలని ట్రంప్ ప్రతిపాదన

అమెరికా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన చైనా

ఆంక్షలతో సమస్యలు మరింత జఠిలమవుతాయన్న విదేశాంగ మంత్రి

శాంతి చర్చలకే తాము కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 14)

యుద్ధాలను ప్రోత్సహించడం తమ విధానం కాదన్న వాంగ్ యీ తమ దేశంపై 50 నుంచి 100 శాతం టారిఫ్‌లు విధించాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనపై చైనా తీవ్రంగా స్పందించింది. యుద్ధాలు, ఆంక్షల ద్వారా సమస్యలను పరిష్కరించలేమని, అవి పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తాయని గట్టిగా బదులిచ్చింది. వివాదాస్పద అంశాల పరిష్కారానికి శాంతియుత చర్చలకే తాము కట్టుబడి ఉన్నామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ స్పష్టం చేశారు.శనివారం స్లోవేనియా పర్యటనలో భాగంగా ఆ దేశ ఉప ప్రధాని తాన్యా ఫజోన్‌తో సమావేశం అనంతరం వాంగ్ యీ విలేకరులతో మాట్లాడారు. "చైనా ఎప్పుడూ యుద్ధాలలో పాల్గొనదు, వాటిని ప్రోత్సహించదు. చర్చల ద్వారా రాజకీయ పరిష్కారాలను ప్రోత్సహించడమే మా విధానం" అని అన్నారు. ప్రస్తుతం

## 'మనోహర్ పారికర్ ఎవరు?' మరోసారి ఇరకాటంలో అజిత్ పవార్..



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 14)

మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ మరోసారి ఇబ్బందికర పరిస్థితుల్లో చిక్కుకున్నారు. ఇటీవల ఓ మహిళా ఐపీఎస్ అధికారితో ఆయన వాగ్వాదానికి దిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా గోవా మాజీ సీఎం, దివంగత నేత మనోహర్ పారికర్ ఎవరంటూ ప్రశ్నించి.. ఇరకాటంలో పడ్డారు. పుణె పర్యటనలో భాగంగా ఈ పరిస్థితి ఎదురైంది.

పుణెలోని కేశవ్‌నగర్‌లో స్థానికులతో మాట్లాడిన అజిత్ పవార్.. వారి సమస్యల గురించి ఆరా తీశారు. ఈ క్రమంలోనే వారంతా ట్రాఫిక్ రద్దీ, ఇతర సమస్యలను లేవనెత్తారు. వీటి పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే ఓ మహిళ మనోహర్ పారికర్ ప్రస్తావన తీసుకొచ్చారు. ఆయన గోవాలో ఆకస్మిక తనిఖీలు చేపడుతూ.. సమస్యలను స్వయంగా పరిశీలించేవారని, తమ ప్రాంతంలోనూ ఇదే విధమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అంతలోనే అజిత్ పవార్ జోక్యం చేసుకుని.. అసలు పారికర్ ఎవరు? అంటూ ప్రశ్నించడం గమనార్హం. గోవా మాజీ నేత అని ఆమె బదులిచ్చారు. ఈ వ్యవహారం కాస్త చర్చనీయాంశంగా మారింది.

నీకెంత ధైర్యం? మహిళా ఐపీఎస్‌తో అజిత్ పవార్ వాగ్వాదం

ఐఐటీ బాంబే నుంచి ఇంజినీరింగ్‌లో పట్టా పొందిన మనోహర్ పారికర్.. గోవాకు మూడు సార్లు -మిగతా 2లో

## హిందీని ఆ ఒక్క రంగానికే పరిమితం చేయొద్దు: అమిత్ షా

సైన్స్, టెక్నాలజీ, న్యాయ రంగాల్లోనూ హిందీ వాడాలన్న అమిత్ షా

ప్రాంతీయ భాషలకు హిందీ పోటీ కాదు, స్నేహితురాలు మాత్రమేనని స్పష్టం

తమ మాతృభాషలోనే లేఖలు రాయాలంటూ సీఎంలకు కేంద్ర హోంమంత్రి పిలుపు

అంతర్జాతీయ వేదికలపై హిందీకి మోదీ గౌరవం పెంచారని ప్రశంస

పిల్లలకు మాతృభాషలోనే బోధించాలని తల్లిదండ్రులకు సూచన



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,సెప్టెంబర్ 14)

హిందీని కేవలం సంభాషణలకు, అధికారిక కార్యకలాపాలకు మాత్రమే పరిమితం చేయకూడదని, సైన్స్, టెక్నాలజీ, న్యాయం, పోలీసు యంత్రాంగం వంటి కీలక రంగాలకు కూడా దానిని మూలస్తంభంగా మార్చాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. హిందీ ఇతర భారతీయ భాషలకు పోటీ కాదని, వాటన్నిటికీ ఒక నేస్తం మాత్రమేనని ఆయన పునరుద్ఘాటించారు.

హిందీ దివస్ సందర్భంగా ఆదివారం జరిగిన ఐదవ అఖిల భారత అధికార భాషా సమ్మేళనంలో అమిత్ షా ప్రసంగించారు. "అన్ని పనులు -మిగతా 2లో

## అమెరికాకు షాకిచ్చిన చైనా.. చర్చల వేళ రెండు దర్యాప్తులు మొదలు..



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 14)

ఎప్పుడూ చైనా పై ఏదో ఒక దర్యాప్తు మొదలుపెట్టామని అమెరికా చెప్పడం సర్వ సాధారణంగా చూస్తుంటాం. కానీ, ఈ సారి సీను రివర్స్ అయింది. వాషింగ్టన్ రెండు అంశాల్లో తప్పుడు విధానాలు అవలంభిస్తోందంటూ.. -మిగతా 2లో

## వైకాపా అవినీతి పాలనకు చంద్రబాబు, మోదీ చరమగీతం పాడారు: జేపీ నడ్డా



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 14)

ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో నడుస్తోందని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చేపట్టిన 'సారథ్యం' యాత్ర ముగింపు సభలో ఆయన మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం.. అవినీతి, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు అవలంబించిందని -మిగతా 2లో

# దేశ వ్యతిరేక శక్తులను కాంగ్రెస్ రక్షిస్తోంది..

ఈ సందర్భంగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని పేర్కొన్నారు. దీనికి ముందు దరంగ్ జిల్లాలోని మంగల్‌డోయ్‌లో రూ.6,300 కోట్ల విలువైన ఆరోగ్య, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. దరంగ్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ నిర్మాణంతో పాటు, నర్సింగ్ కాలేజీ, జీఎన్ఎమ్ పాఠశాలను ప్రారంభించారు.

# మణిపుర్‌లో ప్రధాని పర్యటన ఆ రాష్ట్ర ప్రజలను అవమానించడమే

సానుభూతి వ్యక్తం చేయడానికి సమయమే దొరకలేదా? అప్పుడు మీ రాజధర్మం ఏమైంది?' అని ఖర్గే 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ప్రస్తావిస్తూ.. 'మోదీ ఇప్పుడైనా ఆ రాష్ట్రంలో పర్యటించడం మంచిదే. కానీ ఇంతకాలం జరిగిన హింస, ప్రాణ నష్టాన్ని ఆపేందుకు ముందే వచ్చి ఉంటే బాగుండేది' అని తెలిపారు.

## మహిళా సాధికారత కమిటీ సదస్సులో ఫలవంతమైన చర్చలు

అందిపుచ్చుకోవడంలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించామన్నారు.సాంకేతికంగా మహిళలకు ఎదురయ్యే సవాళ్లు, పరిష్కారాలపై చర్చ సందర్భంగా రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి మాట్లాడారు. మారుతున్న సాంకేతికతను మహిళలు అందిపుచ్చుకోవాలన్నారు. ఏఐ, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీపై మహిళలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. స్టెమ్ విభాగంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్నారు.

## యుద్ధాలు మా పని కాదు.. ట్రంప్‌కు గట్టిగా బదులిచ్చిన చైనా

అంతర్జాతీయ సమాజం గందరగోళం, ఘర్షణలతో నిండి ఉందని, ఈ సమయంలో బహుళపాక్షిక విధానాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. చైనా, యూరప్‌లు ప్రత్యర్థులుగా కాకుండా మిత్రులుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

అంతకుముందు, డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. "రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగిసే వరకు నాటో కూటమి చైనాపై 50 నుంచి 100 శాతం టారిఫ్‌లు విధించాలి. రష్యాపై చైనాకు బలమైన పట్టు ఉంది. ఈ భారీ సుంకాలు ఆ పట్టును విచ్ఛిన్నం చేస్తాయి. తద్వారా ఈ భయంకరమైన యుద్ధానికి ముగింపు పలకవచ్చు" అని ట్రంప్ పోస్ట్ చేశారు.

## మొదటి పేజీ తరువాయి

గతంలో కూడా ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. అమెరికాకు వ్యతిరేకంగా జిన్‌పింగ్ కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. అయితే, ఆసక్తికరంగా, ఈ ఆరోపణలు చేసిన కొన్ని గంటలకే చైనా నాయకత్వంతో తన వ్యక్తిగత సంబంధాలు చాలా బాగున్నాయని చెప్పడం గమనార్హం.

## 'మనోహర్ పారికర్ ఎవరు?' మరోసారి ఇరకాటంలో అజిత్ పవార్..

ముఖ్యమంత్రిగా పనిచేశారు. నరేంద్ర మోదీ తొలి పర్యాయంలో మూడేళ్లపాటు రక్షణశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. నిరాడంబర శైలి, పాలనాపర నైపుణ్యాలతో పేరుపొందారు. గోవాలో స్కూటర్‌పై తిరుగుతూ సమస్యలను స్వయంగా తెలుసుకునేవారు. క్యాన్సర్‌తో బాధపడుతూ 2019లో మృతి చెందారు. గోవా మోపాలోని అంతర్జాతీయ విమానాశ్రయం, 'రక్షణశాఖ పరిధిలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలిసిస్'లకు ఆయన పేరు పెట్టారు.

## అమెరికాకు షాకిచ్చిన చైనా.. చర్చల వేళ రెండు దర్యాప్తులు మొదలు..

బీజింగ్ రెండు దర్యాప్తులు మొదలుపెట్టింది. అది కూడా స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో రెండు దేశాల మధ్య చర్చలు మొదలుకానున్న వేళ కావడం గమనార్హం. ఈ సమావేశంలో జాతీయ భద్రత, టిక్‌టాక్ సోషల్ మీడియా యాజమాన్య హక్కుల వంటివి చర్చకు రానున్నాయి.అమెరికా సెమీకండెక్టర్లను లక్ష్యంగా చేసుకొని చైనా ఈ దర్యాప్తులు చేపట్టింది. కొన్ని ఐసీ చిప్స్‌లో అమెరికాపై యాంటీ డంపింగ్ ఇన్వెస్టిగేషన్‌ను మొదలుపెట్టింది. వీటిని అమెరికాలోని టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్, ఆన్ చిప్స్ సంస్థలు తయారు చేస్తుంటాయి. చైనా లో తయారైన సెమీకండెక్టర్లపై వివక్ష చూపుతోందంటూ మరో దర్యాప్తును చేపట్టింది.

ఆదివారం మాడ్రిడ్‌లో చైనా వైస్‌ప్రీమియర్ లిఫెంగ్, అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ భేటీ కానున్నారు. అమెరికా ఎగుమతి నియంత్రణలు, టారిఫ్‌లు వంటి వాటిని ఈ సందర్భంగా చైనా బలంగా ప్రస్తావించే అవకాశం ఉంది. శుక్రవారం అమెరికా ప్రభుత్వం 23 సంస్థలను ఆంక్షల పరిధిలోని జాబితాలో చేర్చడంతో చైనా ప్రతీకారంగా ఈ నిర్ణయం తీసుకొంది. వీటిల్లో చైనా చిప్స్ తయారీ సంస్థ ఎస్ఎమ్ఐసీ కూడా ఉంది.

వరద సాయం.. ఉగ్ర సంస్థల పరం: పాక్‌లో లష్కరే స్థావరాల పునరుద్ధరణ

మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడు తన గురిని చైనా పై పెట్టారు. నాటో దేశాలన్నీ రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయాలని శనివారం పిలుపునిచ్చారు. దాంతోపాటు రష్యన్ పెట్రోలియం కొంటున్న చైనాపై 50 నుంచి 100 శాతం సుంకాలు విధిస్తానని కూడా సంకేతం పంపారు.

భారీస్థాయిలో డ్రాగన్‌పై సుంకాలు విధిస్తేనే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నిలిచిపోతుందని తాను విశ్వసిస్తున్నట్లు ప్రకటించారు. కొన్ని నాటో దేశాలు ఇప్పటికీ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం దిగ్భ్రాంతికి గురిచేస్తోందని ట్రంప్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. యుద్ధాన్ని నిలువరించేందుకు కావాల్సిన నిబద్ధత కొన్ని నాటో దేశాల్లో 100 శాతం కన్నా ఎంతో తక్కువగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## వైకాపా అవినీతి పాలనకు చంద్రబాబు, మోదీ చరమగీతం పాడారు: జేపీ నడ్డా

విమర్శించారు. "ప్రస్తుతం 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' నినాదంతో ముందుకు వెళ్తున్నాం. అయోధ్యలో రామ మందిరం నిర్మించాం. ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేశాం. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం కోసం జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ముందుగానే దసరా, దీపావళి తీసుకొచ్చాం. రాష్ట్రంలో జాతీయ రహదారులు అభివృద్ధి చేశాం. విశాఖ, కాకినాడ, తిరుపతి స్మార్ట్ సిటీలుగా నిలుస్తున్నాయి. సాగర్‌మాల పేరుతో 14 పోర్టులు నిర్మిస్తున్నాం. పది కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలు ఏర్పాటు చేశాం. కొత్తగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఇచ్చాం. రైల్వేలో అమృత్ భారత్, వందే భారత్ తెచ్చాం. విశాఖ, విజయవాడ, ఓర్వకల్లును అభివృద్ధి చేశాం. భోగాపురానికి రూ.625 కోట్ల నిధులు ఇస్తున్నాం. ఆరు కొత్త వైద్య సంస్థలు ప్రారంభించాం. ప్రపంచంలో అతి ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు ఉన్న పార్టీ భాజపా. మోదీ నాయకత్వంలో 12 ఏళ్లుగా అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నాం. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుంది.

### 2014కు ముందు దేశంలో అసమర్థ, వారసత్వ రాజకీయాలు

2014కు ముందు దేశంలో అసమర్థ, వారసత్వ రాజకీయాలు నడిచేవి. అప్పట్లో దేశంలో అవినీతి రాజ్యమేలింది. 2014కు ముందు ప్రజలను మభ్య పెట్టేందుకు మేనిఫెస్టో తీసుకొచ్చి ఎన్నికలయ్యాక మరిచిపోయేవారు. వైకాపా పాలనలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోయింది. ఆ పార్టీ అవినీతి పాలనకు చంద్రబాబు, మోదీ చరమగీతం పాడారు. ఇప్పుడు మోదీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తోంది. ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి. ఆంధ్ర ప్రజల గుండెల్లో మోదీ ఉన్నారు. ఆయన గుండెల్లో ఆంధ్రప్రదేశ్ ఉంది. సైద్ధాంతిక పునాదులపై నిర్మాణమైన పార్టీ భాజపా" అని జేపీ నడ్డా అన్నారు.

## హిందీని ఆ ఒక్క రంగానికే పరిమితం చేయొద్దు: అమిత్ షా

భారతీయ భాషల్లో జరిగినప్పుడు, ప్రజలతో మన బంధం దానంతట అదే బలపడుతుంది" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఒక ప్రత్యేక పిలుపునిచ్చారు. తమ మాతృభాషలోనే కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని, ఆ లేఖలకు తాను కూడా వారి భాషలోనే సమాధానం ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత దశాబ్ద కాలంలో భారతీయ భాషలకు, సంస్కృతికి పునరుజ్జీవనం లభించిందని షా ప్రశంసించారు. ఐక్యరాజ్యసమితి, జీ-20 వంటి అంతర్జాతీయ వేదికలపై ప్రధాని మోదీ హిందీలో మాట్లాడి భారతీయ భాషల గౌరవాన్ని ఇనుమడింపజేశారని గుర్తుచేశారు. బానిసత్వపు చిహ్నాల నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు ప్రధాని మోదీ తీసుకున్న 'పంచ ప్రాణ్' (ఐదు ప్రతిజ్ఞలు)లో భాషలకు కూడా కీలక పాత్ర ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చెప్పిన మాటలను ఆయన ఉటంకించారు. 'స్వరాజ్, స్వధర్మం, స్వభాష' అనే మూడు అంశాలు దేశ ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్నాయని అన్నారు. పిల్లలకు వారి మాతృభాషలోనే విజ్ఞానాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. వేరే భాషలో నేర్చుకోవడం వల్ల పిల్లల అభ్యాస సామర్థ్యం 30 శాతం వరకు తగ్గిపోతుందని ఆయన పేర్కొన్నారు. 'భారతీయ భాషా అనుభాగ్' ఏర్పాటుతో అధికార భాషా విభాగం ఇప్పుడు పూర్తిస్థాయి శాఖగా మారిందని ఆయన తెలిపారు.

# ఇద్దరు విద్యార్థులకు స్కాలర్‌షిప్ పంపిణీ






(షణ్ముఖ వెలుగు, గుంటూరు, సెప్టెంబర్ 14)

ఏపీ అవోపా తరపున గుంటూరులో వెంకటేశ్వర విజ్ఞాన మందిర్‌లో ఆదివారం జరిగిన ఎడ్యుకేషనల్ స్కాలర్షిప్‌లో పొదిలి ఆవోపా తరుపున ఇద్దరు విద్యార్థులకు 15వేల రూపాయల చొప్పున ఇద్దరికీ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ స్కాలర్షిప్‌లు గోల్ల సాయి ప్రసూన, చలవాది సాయి యశ్వంత్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఆవోపా ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్‌లు, డి కోటేశ్వరరావు, పి నాగేశ్వరావు, పి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# భవిష్యత్ విద్యా రూపకల్పనలో "కిట్స్" ముందడుగు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టెంబర్ 14)





పశ్చిమ ప్రకాశం జిల్లాలోని ప్రముఖ విద్యాసంస్థ కృష్ణా చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ లో ఆదివారం ఒక ప్రత్యేక శిక్షణా కార్యక్రమం జరిగింది. ఫ్యూచర్ ఓఎస్ సంస్థతో కలిసి ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ జనరేటివ్ ఓఎస్ అంశంపై 1-రోజు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్‌ను కళాశాలలో విజయవంతంగా నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న అధ్యాపకులకు జెనరేటివ్ ఏఐ టూల్స్‌పై ప్రత్యక్ష శిక్షణ, విద్యలో ఏఐ వినియోగం, లైవ్ హ్యాకథాన్, అలాగే ఇండస్ట్రీ నిపుణులతో ప్యానెల్ చర్చలు నిర్వహించబడ్డాయి. పాల్గొన్నవారికి సర్టిఫికేట్లు మరియు ప్రాక్టికల్ ఫ్రేమ్‌వర్క్స్ అందజేయబడ్డాయి. ఇండస్ట్రీ నుంచి శ్రీ సతీష్ కరి , శ్రీ బాలాజీ వుప్పులూరి ముఖ్య వనరుల వ్యక్తులుగా వచ్చి, తమ అనుభవాలను పంచుకున్నారు. సంస్థ చైర్మన్ ఏ.వి.రాంబాబు, కార్యదర్శి , ప్రతినిధి ఏ.కృష్ణా చైతన్య ఈ కార్యక్రమానికి వ్యక్తిగతంగా హాజరు కాలేకపోయినప్పటికీ, వారి ప్రోత్సాహం, మద్దతు వర్క్‌షాప్ విజయవంతం కావడానికి ప్రేరణగా నిలిచింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది విద్యా రంగానికి కొత్త దారులు చూపిస్తోంది. ఇలాంటి వర్క్‌షాప్‌లు ఉపాధ్యాయులను సమకాలీన పరిజ్ఞానంతో తయారుచేసి, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడానికి సహాయపడతాయి అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జెనరేటివ్ ఏఐ నేడి భవిష్యత్‌లో ప్రతి రంగంలోనూ విస్తృత అవకాశాలను తెరుస్తోంది. ఉపాధ్యాయులు ఈ జ్ఞానం ఆచరణలో పెడితే, విద్యార్థులు ప్రపంచస్థాయి పోటీల్లో నిలదొక్కుకోగలరు అన్నారు. ట్రైనింగ్ హెడ్ మాట్లాడుతూ కిట్స్ ఎప్పుడూ ఫ్యాకల్టీ స్కిల్ డెవలప్‌మెంట్‌కి ప్రాధాన్యత ఇస్తుంది. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఏఐ టూల్స్ వినియోగంలో ప్రాక్టికల్ అవగాహన సంపాదించారు. ఇది విద్యార్థుల కెరీర్ నిర్మాణానికి బలమైన పునాది వేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు డిజిటల్ ఇంటరాక్టివ్ సెమినార్ హాల్‌లో జరిగింది. మొత్తం కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. చివరగా ట్రైనింగ్ విభాగం తరపున స్పీకర్లు, నిర్వాహకులు, పాల్గొన్న అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 14)

సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ మందిరంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా



ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే వారి యొక్క అర్జీల నమోదు, నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# బదిలీ పై వెళ్తున్న ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌కు వీడ్కోలు పలికిన మండవ మురళీకృష్ణ, పోతినేని శ్రీనివాసరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 14)

14 నెలలు ప్రకాశం జిల్లాలో ఎస్పీగా విధులు నిర్వహించి బదిలీ పై విజయనగరం వెళుతున్న ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌కు ఆదివారం స్థానిక పోలీస్ కళ్యాణ మండపంలో వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ, మద్దిపాడు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్) లు బొకే అందజేసి అభినందనలు తెలిపారు.





షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## వైశ్య భవన్ నందు స్వర్గీయ కొణిజేటి రోశయ్య విగ్రహం, లిఫ్టును ప్రారంభించిన టిజి, శిద్దా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 14)

ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు, ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కోట హనుమంతరావు ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన లిఫ్టు, జిల్లా ఆర్యవైశ్య సంఘం (తరువాయి 4లో...)

# వైభవంగా రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్ట్ సంక్షేమ సేవా సంఘం ఆవిర్భావ వేడుకలు

## కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల ఆర్యవైశ్య జర్నలిస్టుల నిర్వహణ





(షణ్ముఖ వెలుగు, కడప, సెప్టెంబర్ 14)

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టు సంక్షేమ సేవా సంఘం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాలో పలువురు జర్నలిస్టుతో కలిసి ఆదివారం బద్వేల్ పట్టణంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో రాష్ట్ర కన్వీనర్ రవికుమార్ మరియు కోకన్వీనర్ల ఆదేశాల మేరకు బద్వేల్ పట్టణంలో వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాలలోని పలువురు జర్నలిస్టులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, పత్తి హేమలత, పుష్పలత, వల్లంకొండు ధనలక్ష్మి, అక్కిసెట్టి జ్యోతిర్మయి, కొండపల్లి సుగుణ, లక్ష్మీకాంతమ్మ సముద్రాల పద్మావతి ల ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టుల తో కలిసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం అమ్మవారి ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాజరైన పలువురు మహిళలకు శాలువాతో సత్కరించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, మాజీ అధ్యక్షులు కె వి సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి వెంకట సాయి కృష్ణ, ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్ ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కనుమరులపూటీ ప్రసాద్, శ్రీ రాచపూడి నాగభూషణం కళ్యాణ మండపం అధినేత డాక్టర్ రచపూడి దిలీప్ కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, పెసల నాగరాజ ఫౌండేషన్ నిర్వాహకులు పెసల నాగరాజు, వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమల శెట్టి సిద్దయ్య, చాటుకొండు వెంకటసుబ్బయ్యతో పాటు పాల్గొన్న వారికి సాదరంగా ఆహ్వానం పలికి శాలువాలతో పలువురిని జర్నలిస్టులు వారిని సత్కరించారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి జర్నలిస్టులను వారి సేవలను అభినందిస్తూ పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు శాలువాతో సత్కరించడం జరిగింది. అలాగే ఉమ్మడి జిల్లాలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హాజరైన పలువురికి శివా టెక్స్ టైల్స్ యజమాని తులసి వెంకట శివ నారాయణ, పావని టెక్స్ టైల్స్ యజమాని కోట మధుసూదన్ సహకారంతో పలువురికి పట్టు పంచ, పట్టు టవళ్లను అందజేశారు. జర్నలిస్ట్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్ట్ సంక్షేమ సేవా సంఘం అనే కమిటీని కన్వీనర్ రవికుమార్, మరియు కో కన్వీనర్స్ ఒక నామకరణం చేయడం ఎంతో సంతోషకరమన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి వారిదలా పని చేసే జర్నలిస్టులు సేవలు మరువ లేనివన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి మండలం, ప్రతి నియోజకవర్గ స్థాయిలో ఆర్యవైశ్య జర్నలిస్టులను గుర్తించి ఒక వేదిక పైకి ఆహ్వానం పలికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం అనేది చాలా గొప్ప సంకల్పమని పలువురు వక్తలు రాష్ట్ర కన్వీనర్, కోకన్వీనర్లకు వారు అభినందనలు తెలిపారు. కడప అన్నమయ్య జిల్లాలలో పనిచేసే జర్నలిస్టులకు ఏ అవసరం వచ్చిన తాము ఎల్లవేళలా వారికి చేయూతనిచ్చే విధంగా అందుబాటులో ఉంటామన్నారు. సమిష్టి కృషితో మరికొందరు కూడా ఆర్యవైశ్యులు జర్నలిస్టులుగా ముందుకు వచ్చి మనలో మనకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేయాలన్నారు. అమ్మవారి ఆశీస్సులతో మీ సంఘం దినదినాభివృద్ధి చెందాలని పలువురు ఆశీర్వదించారు. అనంతరం కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాల ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఇంచార్జ్ వల్లంకొండు వెంకటరమణ, చలపాటి రవికుమార్‌తో పాటు పలువురు మాట్లాడుతూ కలం కౌంటర్ అధినేత రవికుమార్ గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రతి మండల స్థాయిలో ఉన్నటువంటి ఆర్యవైశ్య జర్నలిస్టులను గుర్తించి ఒక గ్రూపులోకి చేర్చి ఒక వేదిక పైన కలవాలని దృఢ సంకల్పంతో గత నెల 31వ తారీఖున పెనుగొండలోని అమ్మవారి పాదాల చెంత ఆర్యవైశ్య మీడియా సోదరుల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు (తరువాయి 4లో...)

## జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి హర్షవర్ధన్ రాజు

### శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి

### మహిళలు, పిల్లల భద్రతను పెంపొందించడం ప్రధాన ధ్యేయం

### మీడియాతో నూతన ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 14)

ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా వి హర్షవర్ధన్ రాజు ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీని ఏఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఎ ఆర్ అదనపు ఎస్పీ కె శ్రీనివాసరావు, అన్ని సబ్‌డివిజనల్ డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా





ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు పేరు ఈ జిల్లాకు ఉండటం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ జిల్లాకు ప్రత్యేకమైన గౌరవం, మంచి పేరు ఉంది. ఆ పేరుకు మరింత విలువ వుండేలా కృషి చేసి, ప్రజలకు సేవ చేయడానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణను ప్రధాన లక్ష్యంగా చేసుకుని విధులు నిర్వహిస్తానని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, సిబ్బంది నుండి అధికారుల (తరువాయి 4లో...)

## ఎమ్మెల్యే ఉగ్ర కు రైతుల ఫిర్యాదు

### ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన కొత్తూరు రైతులు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టంబర్ 14)

కొన్నేళ్ళ క్రితం ప్రభుత్వం పట్టాలు ఇవ్వడంతో సాగు చేసుకుంటున్న మా భూములను సాగు చేసుకోకుండా అడ్డుకుంటున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని హనుమంతునిపాడు మండలం ఉమ్మనపల్లి పంచాయతీలోని కొత్తూరు గ్రామ రైతులు ఆదివారం ఎమ్మెల్యే ఉగ్ర ను కలిశారు. పంచాయతీలోని అగ్రహారంకు చెందిన సూరపనేని బాలయ్య, పెద్దవెంకటాయపల్లి రెవెన్యూ లోని భూమి అంతా నాదేనంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు వాపోయారు. 2023లో బాలయ్య కుటుంబీకుల పేరుతో సర్వే నెం.1 లో గల ప్రభుత్వ భూమి 120 ఎకరాలను సెటిల్‌మెంటుగా ఆన్‌లైన్ చేయించుకుని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారు. దాంతో అప్పటి తహశీల్దార్ హరిబాబు బాలయ్య కుటుంబీకుల పై హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు బాలయ్యతో పాటు మరో ఐదుగురిని జైలుకి పంపారు. కానీ ఇటీవల మరలా బాలయ్య కుటుంబీకులు భూములు మావంటూ డ్రోన్ కెమెరాతో సర్వే చేసినట్లు రైతులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం భూములు తమవేనని కాని బాలయ్య కావాలని సాగును అడ్డుకుంటున్నాడని ఎమ్మెల్యేకు నరసమ్మ, మందాడి శ్రీనివాసరెడ్డి, కందె శ్రీను, బాలకృష్ణ, తదితరుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి బాలయ్య పై ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర తహశీల్దార్, ఎస్ఐలకు ఫోన్ చేసి రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న బాలయ్య పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పందించిన పోలీసులు బాలయ్యను స్టేషన్‌కు పిలిచి విచారించారు. మీ వద్ద ఏమైనా పత్రాలు ఉంటే చూపాలని పోలీసులు బాలయ్యను ప్రశ్నించారు. తన వద్ద ఏమీ లేవని చెప్పడంతో గతంలోనే క్రైమ్ నెంబర్ 84తో 2023లో నీ పై కేసు నమోదు అయ్యి ఉందని, రైతులు చేసుకుంటున్న సాగుకు ఆటంకం కల్గిస్తే కేసులు నమోదు (తరువాయి 4లో...)

## బాపట్ల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బి ఉమామహేశ్వర్

### గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను కట్టడి చేయడం పై ప్రత్యేక దృష్టి

### మీడియాతో ఎస్పీ బి ఉమామహేశ్వర్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 14)

గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను కట్టడి చేయడంపై, మహిళలు మరియు చిన్నపిల్లలపై జరుగుతున్న నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐ.పి.ఎస్. తెలిపారు. సెప్టెంబర్ 14న ఆదివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వేద మంత్రోచ్చారణల నడుమ జిల్లా 3వ నూతన ఎస్పీగా ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, రేపల్లె డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు, బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్, ఏ.ఆర్ డీఎస్పీ పి. విజయసారథి, జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు తదితరులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ, సాధారణ బదిలీలలో భాగంగా బాపట్ల జిల్లాకు ఎస్పీగా నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్. కృతజ్ఞతలు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయిరూల నియంత్రణ, మహిళలపై జరుగుతున్న నేరాల అరికట్టడం, సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని



4

# వైశ్య భవన్ నందు స్వర్గీయ కొణిజేటి రోశయ్య విగ్రహం, లిప్పును ప్రారంభించిన టిజి, శిద్దా







ప్రధాన కార్యదర్శి మువ్వల శీను ఏర్పాటు చేసిన స్వర్గీయ కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు చేతులు మీదుగా ఆదివారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, ఆర్యవైశ్య మహాసభ కోఆర్డినేటర్ ఇల్లూరి లక్ష్మయ్య, ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు పెనుగొండ సుబ్బరాయుడు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు పెనుగొండ శ్రీను, మాజీ ప్రధానకార్యదర్శి జలదంకి వెంకట కృష్ణారావు, మాజీ ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీను, మాజీ కోశాధికారి వక్కలగడ్డ మల్లికార్జునరావు, జిల్లా మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంతకు ముందు శ్రీ వాసవి మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో దాతలను అభినందించారు. కోట హనుమంతరావు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బి ఉమామహేశ్వర్





వినియోగించుకొని కేసుల దర్యాప్తును వేగవంతం చేస్తామన్నారు. సముద్రతీర ప్రాంతాలలో భద్రత చర్యలపై మరింత దృష్టి పెడతామని తెలియజేశారు. జిల్లాలోని ప్రధాన అంశాల పై దృష్టి సారించి శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని శాంతి భద్రతల పరిస్థితులు, స్థానికంగా ఉన్న సమస్యలపై సమగ్ర చర్చ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతను అనుసరించి, జిల్లా పరిస్థితులకు అనుగుణంగా నేర నియంత్రణపై పోలీస్ అధికారులు దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను పూర్తి స్థాయిలో అరికట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. దీనికోసం తగిన కార్యాచరణను వెంటనే ప్రారంభించాలన్నారు. మహిళలు మరియు చిన్నపిల్లలపై జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. నేరస్తులు తమ తీరును మార్చుకొని సైబర్ నేరాలు, వైట్ కాలర్ నేరాలకు పాల్పడుతున్న సందర్భాలను ఎస్పీ గారు ప్రస్తావించారు. ఈ తరహా నేరాలను అధిగమించేందుకు పోలీస్ అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. కానిస్టేబుల్ స్థాయి నుండీ ఉన్నతస్థాయి అధికారుల వరకు ప్రతీ ఒక్కరు సాంకేతికతలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా, సైబర్ నేరాల ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతీరోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు "విజిబుల్ పోలీసింగ్" మరియు "ఎన్‌ఫోర్స్మెంట్" విధులను నిబద్ధతతో నిర్వర్తించాలన్నారు. ఈ సమయంలో పోలీసులు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తే, అధిక శాతం నేరాలను ఆదిలోనే అరికట్టవచ్చని అభిప్రాయపడ్డారు. బాపట్ల జిల్లాలో విశాలమైన సముద్ర తీర ప్రాంతం ఉండటంతో యాత్రికులు అధిక సంఖ్యలో పర్యటిస్తుంటారని పేర్కొన్నారు. వారి భద్రత దృష్టిలో ఉంచుకుని, తీర ప్రాంతాల్లో పోలీస్ గస్తీని మరింతగా పెంచాలని తెలిపారు.

# జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి హర్షవర్ధన్ రాజు




వరకు అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ప్రజలకు ఉత్తమమైన సేవలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. మహిళల భద్రత, వారి రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. శక్తి యాప్‌పై మరింత విస్తృతంగా అవగాహన కల్పించి, ప్రతి మహిళ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆపదసమయాల్లో సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. జిల్లాలో శాంతి భద్రత పరిరక్షణ, నేరాల నియంత్రణ విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, అసాంఘిక కార్యకలాపాలను అరికడుతూ, నేర రహిత జిల్లాగా మార్చడంలో తనదైన పాత్ర పోషిస్తాన్నారు. నేరాలు, చట్టవ్యతిరేక లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రోత్సహించినా, శాంతి భద్రతలకు మరియు ప్రజాశాంతికి విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ, హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కార్యాచరణలు రూపొందిస్తూ, నూతన ప్రణాళికలను అమలు చేస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే ఉగ్ర కు రైతుల ఫిర్యాదు

చేయడంతో పాటు రౌడీషీట్ ఓపెన్ చేయాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరించారు. సోమవారం కూడా ఎస్ఐ వద్ద హాజరు కావాలని బాలయ్యకు తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన రైతులకు బాలయ్య వల్ల ఏ చిన్న సమస్య ఉన్నా 100 కు ఫోన్ చేస్తే తాము వెంటనే స్పందిస్తామని రైతులకు పోలీసులు హామీ ఇవ్వడంతో రైతులు ఆనందంగా ఇంటికి వెళ్ళారు.

# వైభవంగా రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్ట్ సంక్షేమ సేవా సంఘం ఆవిర్భావ వేడుకలు

చేయడం అక్కడ రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం అని నామకరణం చేసి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో నియోజకవర్గాలు ఆవిర్భావ దినోత్సవం వేడుకలను అంగరంగ వైభవ నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. రాష్ట్ర కన్వీనర్ రవికుమార్, కో కన్వీనర్‌లు దేవతి భగవత్ నారాయణ, భవిరిశెట్టి రామారావు, గోగుల శ్రీనివాసరావు, ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్, చెక్క కేశవ ఆదేశాల మేరకు ఆదివారం కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాలైన బద్వేల్ పట్టణంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం కనుల పండగగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా బద్వేల్ జర్నలిస్ట్ సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఆవిర్భావ సంబరాలలో ప్రత్యేక కేక్ కట్ చేసి పలువురికి స్వీట్ తినిపించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురికి ప్రత్యేక విందు నిర్వహించడం జరిగింది. ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో చీదేళ్ల సుబ్బారావు, కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, చెవుల జయప్రసాద్, నేలపాటి లక్ష్మీనారాయణ, తల్లం సుధాకర్, మెంటా వెంకట నాగేంద్ర, ప్రసాద్, కొణిజేటి చంద్రశేఖర్, చిదెల్ల వెంకటసుబ్బయ్య, సతీష్, రామకృష్ణ, మోటపోతుల శివకుమార్, అంబటి వెంకట బాలాజీ, బైసాని కిరణ్ కుమార్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.






# యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 14)**




ఒంగోలు యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరావు హాజరై ఈ నెల 18,19 తేదీల్లో ప్రకాశం జిల్లాలో యుటిఎఫ్ రణభేరి బైకు జాతాను జయప్రదం చేయాలన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నేడు ఎదుర్కొంటున్న విద్యారంగా సమస్యలు, ఆర్థిక అంశాల మీద ఉపాధ్యాయులను చైతన్యవంతం చేయుటకు యుటిఎఫ్ రాష్ట్ర సంఘం రణభేరి బైకు జాతాను ఈనెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు రాష్ట్రంలో ఇంత జిల్లాల నుండి విజయవాడకు చేరుకునే విధంగా కార్యక్రమాన్ని రూపొందించిందని దీనికి జిల్లాలోని ఉపాధ్యాయులందరూ భారి ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఉపాధ్యాయులకు ఆర్థికంగా రావలసిన డిఏ బకాయిలు సరెండర్ లీవ్ బకాయలు, సిపిఎస్ 90 శాతం బకాయిలు, 11వ పిఆర్‌సి బకాయిలు, 12వ పిఆర్‌సి కమిషన్ నియమించుట, 30% ఐర్ ప్రకటించుట, రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులకు గ్రాడ్యూటీ, కమ్యూటేషన్, ఎన్కేష్మెంట్ మొదలగు అంశాలు ఇప్పటివరకు ఉపాధ్యాయులకు చెల్లించలేదని 2025 డిఎస్సి ఉపాధ్యాయులను పోస్టింగ్ ఇచ్చినప్పటికీ ప్రకాశం జిల్లాలలో ఇంకా 600 ఎస్ జి టి ఖాళీలు మిగిలి ఉంటాయని అన్నారు ఆ ఖాళీ ఉన్న పోస్టులో విద్యార్థులకు బోధనకు ఆటంకం లేకుండా ఎడ్యుకేషన్ అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ను నియమించాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో రణభేరి బైకు జాత ఈ నెల 18వ తేదీ మధ్యాహ్నం కనిగిరిలోకి ప్రవేశిస్తుందని గిద్దలూరు,బి పేట, కంభం, మార్కాపురం, పొదిలి, దర్శి, చీమకుర్తి మీదుగా ఒంగోలుకు 19 తేదీ సాయంత్రం 6 గంటలకు చేరుకుంటుందని ఆయా సెంటర్లోని ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని ఉన్నారు. జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ 2003 డిఎస్సి వారికి మెమో నంబర్ 57 ప్రకారం పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఇటీవలే మరణించిన ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సమావేశంలో రాష్ట్ర ఆడిత్ కమిటీ సభ్యులు ఓవి వీరారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ రవి, జిల్లా సహాధ్యక్షురాలు జి ఉమామహేశ్వరి, జిల్లా కోశాధికారి ఎన్ చిన్నస్వామి, జిల్లా కార్యదర్శి ఎం సత్యనారాయణ రెడ్డి, పి బాల వెంకటేశ్వర్లు, ఎం సంధ్యారాణి, ఏం రాము, కె వెంకయ్య, టి రాజశేఖర్, ఎం శ్రీను, పి వెంకటేశ్వర్లు, కె లక్ష్మీనారాయణ,ఏ పోతులూరయ్య, ఆర్ నారాయణ, ఎస్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# బదిలీపై వెళ్తున్న ప్రకాశం ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌కి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన ప్రకాశం జిల్లా పోలీసు శాఖ

## ప్రజలు, పోలీసు యంత్రాంగం అందించిన సహకారం మరవలేను – ఎస్పీ ఏ ఆర్ దామోదర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 14)**

ప్రకాశం జిల్లాలో 14 నెలలు పాటు ప్రజలకు ఉత్తమ పోలీసింగ్ సేవలందించడంలో, సిబ్బంది సంక్షేమంకు కృషి చెయ్యడంలో తనదైన ముద్ర వేసుకొని సాధారణ బదిలీలలో భాగంగా విజయనగరం జిల్లాకు ఎస్పీగా వెళుతున్న ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌కి పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా ఆత్మీయ వీడ్కోల పెరేడ్ నిర్వహించి ఎస్పీని పూలమాలలు, గజామాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా పెరేడ్ కమాండర్ నుండి గౌరవవందనం స్వీకరించి, పెరేడ్ పరిశీలన అనంతరం ప్లటూన్ ల వారీగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి వారి నుండి ఆత్మీయ వీడ్కోలు తీసుకున్నారు. అనంతరం పోలీసు కవాతు వాహనంలో పెరేడ్ గ్రౌండ్ నుండి ఛాంబర్ వరకు ఎస్పీని ఓపెన్ టాప్ జీపు పై ఊరేగించి పూల వర్షం కురిపించారు. పోలీసులు వాహనాన్ని జిల్లా అధికారులు అందరూ తాళ్లతో లాగి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గత 14 నెలలు కాలంలో చేపట్టిన ప్రతి కార్యక్రమానికి పోలీస్ అధికారులు, సిబ్బంది అందించిన సహకారం అభినందనీయమని అన్నారు. బదిలీల్లో భాగంగా ప్రకాశం జిల్లా నుండి వెళుతున్నప్పటికీ, మీ అందరి సేవలను ఎన్నడూ మరువలేనని పేర్కొన్నారు. ప్ర
















# విశాఖలో కేంద్ర మంత్రి జేపీ నడ్డాను కలిసిన బీజేపీ నేత డాక్టర్ ఏలూరి



**(షణ్ముఖ వెలుగు, విశాఖపట్నం, సెప్టెంబర్ 14)**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చేపట్టిన సారథ్యం రాష్ట్రవ్యాప్త పర్యటన ఆదివారం ముగిసింది.. ఈ సందర్భంగా విశాఖలో భారీ బహిరంగ సభ నిర్వహించారు.. బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.. అనంతరం ఫార్మా పరిశ్రమల అభివృద్ధి గురించి సమావేశం జరిగింది.. ఈ సమావేశంలో నడ్డా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ తో కలిసి బీజేపీ నేత, ప్రముఖ ఫార్మా కంపెనీ అధినేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి నడ్డాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఫార్మా రంగ అభివృద్ధి,విస్తరణపై చర్చలు జరిపారు. డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, “నడ్డా ఆధ్వర్యంలో భారత ఫార్మా రంగం అద్భుతంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు.. ఎన్నడూ లేనివిధంగా గత పదేళ్లలో భారత ఔషధ ఎగుమతులు గణనీయంగా పెరిగాయని తెలిపారు.. ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మా రంగానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని.. విశాఖపట్నం దేశవ్యాప్తంగా ఫార్మా హబ్‌గా ఎదగగల సామర్థ్యం కలిగి ఉంది. దీనికి కేంద్రం నుంచి మరింత మద్దతు లభిస్తే, పరిశ్రమల విస్తరణ వేగవంతమవుతుంది, వేలాది ఉద్యోగాలు సృష్టించబడతాయని పేర్కొన్నారు. అదేవిధంగా మెడికల్ డివైసెస్ అభివృద్ధికి కేంద్రం నుంచి ప్రత్యేక సహకారం ఇవ్వాలని నడ్డా గారిని అభ్యర్థించానన్నారు. వైద్యరంగంలో సాంకేతికతను పెంచడానికి, నాణ్యమైన పరికరాలను దేశీయంగానే తయారు చేసుకోవడానికి ఇది కీలకమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా 36 రకాల క్యాన్సర్ మందులపై జీఎస్టీ రద్దు చేసినందుకు నడ్డాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం వేలాది రోగులకు ఆర్థిక భారం తగ్గించడమే కాక, చికిత్స సులభతరం చేస్తుందని అభిప్రాయపడ్డారు. విశాఖపట్నం భవిష్యత్తులో దేశ ఫార్మా రంగానికి ప్రధాన కేంద్రంగా నిలవాలని, కేంద్రం నుంచి సహకారం మరింత పెరిగితే ఈ లక్ష్యం త్వరలోనే నెరవేరుతుంది అని విశ్వాసం వ్యక్తం చేశారు.

# బీచ్ ఫెస్టివల్స్ పనులను వేగవంతంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 14)**

సూర్యలంక బీచ్ లో జరగనున్న బీచ్ ఫెస్టివల్స్ పనులను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అధికారు లను ఆదేశించారు. ఆదివారం సూర్యలంక లో బీచ్ ఫెస్టివల్స్ నిర్వహించడానికి అవసరమైన పనులను జిల్లాకలెక్టర్ వి.వినోద్ కుమార్ ,బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బీచ్ ఫెస్టివల్ నిర్వహించడానికి అధికారులకు కేటాయించిన పనులను చురుగ్గా చేపట్టాలని ఆయన చెప్పారు. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా వచ్చే పర్యాటకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సూర్యలంక బీచ్ ప్రాంతంలో పారిశుద్ధ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని ఆయన చెప్పారు. బీచ్ ఫెస్టివల్ నిర్వహించడానికి అవసరమైన సభా ప్రాంగణాన్ని, పార్కింగ్ ప్రదేశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, జిల్లాపంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి, పౌరు సరఫరాల శాఖ డిఎం శివ పార్వతి, డీఎస్ఓ జలీల్ భాషా, జిల్లా టూరిజం అధికారి నాగిరెడ్డి, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సరళీకరణ విధానాలతో తీవ్ర అసమానతలు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సిహెచ్ బాబురావు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 14)**

పాలకులు అనుసరిస్తున్న సరళీకరణ విధానాల వలన సమాజంలో అసమానతలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, పట్టణాలు మతోన్మాదం, కార్పొరేట్ దోపిడీ కేంద్రాలుగా మారిపోతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సిహెచ్. బాబురావు తీవ్రంగా విమర్శించారు. ఆదివారం ఒంగోలు సుందరయ్య భవనంలో జరిగిన నగర కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నగర కార్యదర్శివర్గ సభ్యుడు జి.రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణాల్లో బహుళజాతి కంపెనీలు, కార్పొరేట్ సంస్థలు రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాన్ని అదనపు లాభాల సాధనంగా మార్చుకున్నాయని,సామాన్యులకు గృహవసతి దొరకని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం గృహ సముదాయాలను కూడా వ్యాపార వస్తువులుగా మలిచిందని దుయ్య బట్టారు.మురికివాడలు నిర్లక్ష్యం పాలవుతున్నాయని, ఆరోగ్య సమస్యలు తీవ్రమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి,ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలు పట్టణాల్లో మతోన్మాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నాయని, విద్వేషాలు రెచ్చగొట్టి విషబీజాలు నాటుతున్నాయని దునుమాడారు. ప్రజల ప్రయోజనాల కంటే కార్పొరేట్ లాభాల కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ప్రజా సమస్యలపై ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని. రాబోయే పోరాటాల్లో నగర ప్రజలు ముఖ్యపాత్ర పోషించాలి అని బాబురావు పిలుపునిచ్చారు. నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఒంగోలు నగరంలో సుమారు మూడు లక్షల జనాభా, 75 వేల కుటుంబాలు ఉన్నప్పటికీ, ప్రజల సమస్యలు పట్టించుకునే వారే లేరని అన్నారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పట్టాలు, టిట్కో ఇళ్లు ఇప్పటికీ అందలేదని,తాగునీటి సమస్య పరిష్కారం హామీ గానే మిగిలిందన్నారు.పట్టణ నడిబొడ్డున ఉన్న 83 సెంట్ల మార్కెట్ స్థలాన్ని పీపీపీ విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు.అలాగే చెరువులు పూడ్చివేత, స్మశానాలు, పార్కుల నిర్వహణ లోపం, ఇంటిపన్నులు, రిజిస్ట్రేషన్ ఇబ్బందులు, కుక్కల బెడద, డ్రైనేజీ సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయని చెప్పారు. అదనంగా, విద్యుత్ స్మార్ట్ మీటర్ల వల్ల కూడా భారాలు పెరిగాయని విమర్శించారు.ఇళ్ల కోసం, పట్టాల కోసం, స్థానిక సంస్థల సేవల కోసం నగర ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తాం అని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో తంబి శ్రీనివాసులు, ఎన్. వీరాస్వామి, ఆదిలక్ష్మి, బివి రావు, కే. శ్రీనివాసరావు, దామా శ్రీనివాసులు, ఏవి పుల్లారావు, సిహెచ్. రాంబాబు, జి. నర్సయ్య, బి ముసలారెడ్డి, టి భక్తసింగ్ రాజు, పివిఆర్. సుబ్బారావు, జి శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పెమ్మసానికి జీవీ అభినందనలు

### పెమ్మసాని నాగేశ్వరరావును సత్కరించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు





**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టంబర్ 14)**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన పెమ్మసాని నాగేశ్వరరావుకు వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆదివారం ఈ మేరకు పెమ్మసానిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బొల్లాపల్లి మండలం వడ్డెంగుంటకు చెందిన పెమ్మసాని నాగేశ్వరరావు ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముందుగా మాట్లాడిన పెమ్మసాని నాగేశ్వరరావు తనకు పదవి రావడానికి సహకరించినందుకు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సాగునీటి రంగ అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలు, నీటి వనరుల వినియోగం, నదుల అనుసంధానం, రైతుల కోసం మౌలిక సదుపాయాల కల్పన, సాగునీటి ప్రాజెక్టుల పురోగతి తదితర అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణ, మరమ్మతులు, చెక్‌డ్యాంల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని జీవీ ఆంజనేయులు సూచించారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు పార్టీ కోసం కష్టపడిన ప్రతిఒక్కరికి తప్పక గుర్తింపు ఉంటుందని వరసగా లభిస్తోన్న నామినేటెడ్ పదవులే అందుకు నిదర్శనమన్నారు. ముందు వెనక కావొచ్చేమో గానీ నిబద్ధత కలిగిన నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడు అధిష్ఠానం సముచిత గౌరవం ఇస్తుందన్నారు. విపక్ష వైకాపా, తెలుగుదేశానికి మధ్య క్యాడర్‌లోనే స్పష్టమైన తేడాని అంతా గమనించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 15న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కలెక్టర్ వి వినోద్ కుమార్

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 14)**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం నందు, ప్రతి మండల స్థాయిలోని రెవెన్యూ కార్యాలయాలు, రేపల్లె, చీరాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి వినోద్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే అర్జీదారులు ఆన్ లైన్ ద్వారా వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. మీకోసం డాట్ ఏపీ డాట్ జివోవి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. అలాగే వారి అర్జీల నమోదు, అర్జీల స్థితికి సంబంధించిన సమాచారం ఏమైనా తెలుసుకోవాలనుకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1100కి నేరుగా కాల్ చేయవచ్చున్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# మానవతావాది కలెక్టర్ తమీమ్ ఆన్సారియా

## అంబేద్కర్ ప్రతిమ బహుకరణ

## కలెక్టర్ బదిలీ వీడ్కోలు సభలో దళిత నేత నీలం నాగేంద్రరావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 14)**

నలభై ఏళ్ళ దళిత ఉద్యమంలో తాను చూసిన ఎంతోమంది కలెక్టర్లలో నిజమైన పేదల కలెక్టర్ తమీమ్ ఆన్సారియా అని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు అన్నారు. ఆదివారం రిమ్స్ ఆడిటోరియంలో కలెక్టర్ బదిలీ వీడ్కోలు సభలో నాగేంద్ర మాట్లాడుతూ, దళితులు, పేదలు, మహిళలకు తమీమ్ ఆన్సారియా ప్రాధాన్యత ఇచ్చారన్నారు. కారుమంచి జడ్పీ హైస్కూల్లో దళిత బాలికను లైంగికంగా వేధించిన అగ్రకుల టీచర్ని ఫోక్సో కేసు నుంచి కాపాడేందుకు అధికార పార్టీ అగ్రకుల నాయకులు పోలీసులు చైనా గోడలా అడ్డుపడ్డారన్నారు. సింగరాయకొండ ఎస్సై మహేంద్ర దళిత టీచర్ సుధాకర్ను కేసు కట్టక ముందే స్టేషన్కు తీసుకువచ్చి అవమానించారన్నారు. దళిత టీచర్ సుధాకర్ రావును తప్పుడు కేసులో ఇరికించాలనుకున్న పోలీసు ప్రయత్నాలను కలెక్టర్ అడ్డుకున్నారన్నారు. తాను, బీసీ నాయకుడు పొటికలపూడి జయరాం కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో, సుధాకర్ నిర్దోషిగా బయటకు వచ్చారన్నారు. పోలీసులు అగ్రకుల టీచర్ చెన్నకేశవులను అరెస్టు చేశారన్నారు. ఐదున్నర సంవత్సరం క్రితం ఒంగోలు శివారు పేర్నమెట్టలో హత్యకు గురైన చింతగుంట్ల జీవన్ భార్య జ్యోతికి ఉద్యోగం ఇవ్వకుండా ఎస్సీ ఎస్టీ యాక్ట్ వర్తించదని పోలీసులు, ఉద్యోగం తమకే ఇవ్వాలని జీవన్ తల్లితరుపు బంధువులు అడ్డుపడినా, జీవన్ తల్లి హైకోర్టులో దావా వేసినా వెనకడుగు వేయకుండా, రూల్ పొజిషన్ ప్రకారం జ్యోతికి ఉద్యోగం ఇచ్చి తన మానవత్వాన్ని చాటుకున్నారన్నారు. చెంచుగూడాలలో సోలార్ బ్యాటరీలను దొంగతనం చేస్తుంటే కేసులు కట్టకపోవడంపై స్థానిక పోలీసులను నిలదీశారన్నారు. కేసు కట్టవద్దని మీ ఎస్పీ చెప్పారా ? అని పోలీసుల్ని సూటిగా ప్రశ్నించడంతో, పోలీసులు కేసులు నమోదు చేసి బ్యాటరీ దొంగల్ని కట్టడి చేశారన్నారు. మహిళలు, విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడిన తర్లుపాడు ఎండిఓ చక్రపాణి ప్రసాద్, వెల్లంపల్లి ప్రాథమిక పాఠశాల టీచర్ గోపన బోయిన రవికుమార్ను, ఊళ్ళపాలెం జడ్పీ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి హజరత్తయ్యను సస్పెండ్ చేశారన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన నావూరి రామకృష్ణ అనే దళిత కోపరేటివ్ డిపార్ట్మెంట్ ఉద్యోగి కుటుంబ సభ్యుల్ని కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వకుండా 12 సంవత్సరాలు పాటు అధికారులు ఉద్యోగులు జిల్లా ఆఫీసు రాష్ట్ర ఆఫీసు చుట్టూ తిప్పుకొని వేధించారన్నారు. అయితే కలెక్టర్ తమీం ఆన్సారియా 55 ఏళ్ల ప్రకాశం జిల్లా చరిత్రలో ఏ ఒక్క కలెక్టర్ తీసుకొని సాహసోపేత నిర్ణయం తీసుకొని, నావూరి రామకృష్ణ అన్నకు కారుణ్య నియామకం కింద అదే డిపార్ట్మెంట్లో ఉద్యోగం ఇచ్చారన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితుల పేర్లు డిఎస్పీలు పంపకపోయినా, ఆర్డీవోల ద్వారా విచారణ జరిపించి ఎఫ్ఐఆర్లో ప్రస్తావించబడిన బాధితులకు రిలీఫ్ మంజూరు చేసారన్నారు. తనను కలిసిన ఎస్సీ ఎస్టీ బాధితులు పట్ల సానుకూలంగా స్పందించి వారికి అండగా నిలిచారన్నారు. కలెక్టర్ తమీం ఆన్సారియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఆత్మస్థైర్యంగా నిలిచారని బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొటికలపూడి జయరాం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీం ఆన్సారియా మాట్లాడుతూ, అధికారంలో ఉన్నవారికి పనులు ఎలా అయినా జరుగుతాయని, సామాన్య ప్రజలు పనుల కోసం అధికారుల దగ్గరకు వస్తారన్నారు. అందుకే తాను ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు ప్రాధాన్యత ఇచ్చానన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు దీవించబడ్డ వ్యక్తులని, అందుకే వారికి ప్రజలకు సేవ చేసుకునే అవకాశం దక్కిందన్నారు. తమను నమ్మి సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలతో ప్రేమగా మాట్లాడాలని, అవకాశం ఉన్న మేరకు సమస్యను పరిష్కరించాలని సభకు హాజరైన జిల్లా అధికారులకు ఉద్యోగులకు సూచించారు. కలెక్టర్ తమీం ఆన్సారియాను అభినందించిన వారిలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, ఎయిమ్ అధ్యక్షులు కసుకుర్తి ఆగమన రాజు, పట్రా బంగారం, తదితరులు ఉన్నారు.

# రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోదకుమార్

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 14)**

రైతులకు అవసరమైన మేరకు యూరియా సకాలంలో పంపిణి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం కర్లపాలెం మండలం,పెద్దగొల్లపాలెం పంచాయతీ, మార్పు చెన్నయ వారి పాలెం కమ్యూనిటీ హాల్ నందు వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు యూరియా పంపిణీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన మేరకు యూరియా అందజేయాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు. యూరియా ఎక్కడ పంపిణీ చేసేది ముందుగానే రైతులకు సమాచారాన్ని తెలియజేయాలన్నారు. రైతు సేవ కేంద్రాలకు వచ్చే రైతులకు టోకెన్లను పంపిణీ చేయాలన్నారు. రైతు ఎన్ని ఎకరాలలో పంటలు వేశారు దానికి సరిపడా యూరియాను సకాలంలో అందజేసినచో రైతుకు అధిక దిగుబడి వస్తుందన్నారు.ఎన్ని ఎకరాలు భూములు ఉన్నాయి. ఆ భూముల్లో ఏ పంటలు వేశారు, ఎంత యూరియా అవసరం అవుతుందని, నీటి సౌకర్యం ఉందని రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎరువుల కొరత, అధిక ధరలు ఉంటే కంట్రోల్ రూమ్ 82470 40131 నెంబర్ కు ఫోన్ చేసి పిర్యాదు చేయాలని రైతులకు చూచించారు. గత సంవత్సరం లో ఈ మండలంలో ఈరోజు నాటికి ఎన్ని ఎకరాలలో పంటలు వేశారు,ఇప్పుడు ఎన్ని ఎకరాలలో పంటలు వేశారని నిర్ధారణ చేసుకున్నారాని, యూరియా ఎంత వచ్చింది, ఇంకా ఎంత అవసరం అవసరము ఉందని మండల వ్యవసాయ అధికారి ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. యూరియా పంపిణీ చేసిన వివరాలను ప్రతి రోజు రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ఈ మండలానికి చెందిన రైతులకు ఈ మండలంలోనే యూరియా పంపిణీ చేయాలని మండల వ్యవసాయ అధికారి కి చూచించారు. మండలంలో ఎన్ని ఎకరాలు పంటలు పెట్టారో అన్ని ఎకరాలకు మాత్రమే యూరియా పంపిణీ చేయాలని, మండలాలలో ఇప్పటి వరకు ఎంత యూరియా పంపిణి చేశారు, ఇంకా ఎంత అవసరము అవుతుందని అంచనాలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, వ్యవసాయ శాఖ ఏడి అన్నపూర్ణ, ఏడి ధనరాజ్, యంపిడిఓ ఏ శ్రీనివాస్రావు, మండల వ్యవసాయ అధికారి యం సుమంత్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.







# బీచ్ ఫెస్టివల్‌ను రాష్ట్రీయ పండుగలా అత్యంత ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్







**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, సెప్టెంబర్ 14)**

బీచ్ ఫెస్టివల్ ను రాష్ట్రీయ పండుగలా అత్యంత ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై పర్యాటక శాఖ రాష్ట్ర స్థాయి అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో స్థానిక కలెక్టరేట్ నుంచి ఆదివారం హైబ్రిడ్ మోడ్ లో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. బీచ్ ఫెస్టివల్ నిర్వహణకు సూర్యలంక బీచ్ ని ఈనెల 25వ తేదీ నాటికి సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈనెల 26, 27, 28 తేదీలలో సూర్యలంక తీరం వద్ద వేడుకలు జరపాలన్నారు. సాయంత్రం నాలుగు నుంచి రాత్రి 8 గంటల వరకు వేడుకలు జయప్రదంగా నిర్వహించాలన్నారు. ఈనెల 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవం ఉన్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వేడుకల్లో పాల్గొంటారన్నారు. భారీ స్థాయిలో 100 ఫుడ్ కోర్టులు, 350 మరుగుదొడ్లు, పర్యాటకులకు చాలినంత బాతింగ్ షవర్లు, 200 డ్రెస్ చేంజింగ్ రూమ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఇతర జిల్లాలో నుండి ముఖ్యమైన అతిథులు వచ్చే అవకాశం ఉన్నందున అతిథులకు ప్రత్యేకంగా వసతులు కల్పించాలని సూచించారు. వేడుకలకు సంబంధించి తేదీలవారీగా షెడ్యూల్ విడుదల చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. సినీ రంగ ప్రముఖులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఆ మూడు రోజులు తీర ప్రాంతమంతా కోలాహలంగా ఉండేలా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పర్యాటకుల భద్రత, సంరక్షణ బాధ్యత పోలీసు, మత్స్య, అటవీశాఖ అధికారులపై ఉందని కలెక్టర్ చెప్పారు. సాధారణంగా వచ్చేవారికంటే వేడుకలలో పర్యాటకల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నందున గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రజలు విలాసంగా, సరదాతో పర్యటించడానికి హెలికాప్టర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రత్యేక ఆకర్షణగా నిల్వనుందన్నారు. బీచ్ ఫెస్టివల్ ఉమ్మడి కృష్ణాజిల్లా, ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాలలోనూ హోర్డింగ్ లు ఏర్పాటు చేయాలన్నారు. టీవీ చానల్స్, ఆల్ ఇండియా రేడియో, సోషల్ మీడియాలలో విస్తృతమైన ప్రచారం చేయాలన్నారు. భారీ స్థాయిలో బీచ్ ఫెస్టివల్ జరుగుతుందనే విషయాన్ని ప్రజలకు చేరవేయాలన్నారు. వేడుకలకు వచ్చే ప్రజలే సరదాగా వాలీబాల్, కబాడీ వంటి ఆటలు ఆడుకోడానికి క్రీడా సామాగ్రి సిద్ధంగా ఉంచాలన్నారు. పిల్లలు, పెద్దవారు ఆడుకోటానికి సౌకర్యం ఉండాలన్నారు. బాపట్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేడుకల నేపథ్యంలో విక్రయదారులు ఎమ్మార్పీ ధరలకు మించి అధనంగా విక్రయాలు చేస్తే చర్యలు ఉంటాయన్నారు. వేడుకలకు హాజరయ్యే రాష్ట్ర, జిల్లా ప్రజలకు ఇక్కడి జ్ఞాపకాలు మధురానుభూతిని కల్పించేలా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్‌గౌడ్, పర్యాటక కార్పొరేషన్ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, ప్రమోద్, ఆర్డీవోలు, జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి దాయకంగా శ్రీగిరి బాలవిహార్ శిక్షణ తరగతులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 14)**

శ్రీగిరి - బాలవిహార్ శిక్షణ తరగతులతో చిన్నారులలో ఉత్సాహం ఉరుకులెత్తున్నది. " అన్ని రహదారులు రోమ్ కే చేరుస్తాయి" అనే నానుడి ప్రచారంలో ఉంది. అలాగే ఆదివారం అనగానే పిల్లలు పెద్దల పాదాలు శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం చెంతనే ఉన్న శ్రీగిరి గో క్షేత్రానికి వడి వడిగా దారి తీస్తున్నాయి. శ్రీగిరి గో క్షేత్ర భవనంలో ప్రతి ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం... చిన్మయ మిషన్ ల సంయుక్త నిర్వహణలో జరిగే బాల విహార్ శిక్షణ తరగతులకు చిన్నారులను తీసుకు వెళ్లి భారతీయ సంస్కృతి , సనాతన ధర్మం, నైతిక విలువలు, వేదాలు ఉపనిషత్తులు రామాయణ భారత భాగవతాలు భగవద్గీత శ్లోకాలు వంటివి నేర్పి తమ పిల్లలను వ్యక్తిత్వ వికాసం కలిగిన వారిగా తీర్చిదిద్ది వారి భవితకు బంగరు బాటలు వేయాలనేది పెద్దల ఆశయం, గత 5 వారాలుగా జరుగుతున్న శిక్షణ తరగతులు శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు. చిన్మయ మిషన్ ప్రబోధకులు ఆశించిన విధంగా సత్ఫలితాలను ఇస్తున్నాయి. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గో క్షేత్ర భవనంలో ఆదివారం నిర్వహించిన శ్రీగిరిబి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో చిన్నారులు భగవద్గీత శ్లోకాలు శ్రావ్యంగా ఆలపిస్తూ తల్లిదండ్రులకు కార్యక్రమ నిర్వాహకులకు ఆనందాన్ని కలుగ చేశారు. చిన్మయ మిషన్ ప్రబోధకులు హరీష్ చైతన్య విద్యార్థుల చేత గోవింద నామాలను పఠింప చేశారు, గురువు దైవ స్వరూప మని వివరించారు.ప్రతి ఆదివారం శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవనం రెండవ అంతస్తులో ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు జరిగే శిక్షణ తరగతులకు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి.. ధర్మకర్తల మండలి నిర్వాహకులు.. చిన్మయ మిషన్ ప్రబోధకులు నేతృత్వం వహిస్తున్నారు. నైతిక విలువలతో.. ఆధ్యాత్మిక జ్ఞానంతో కూడిన సమాజ సాధన లక్ష్యంగా శ్రీగిరి విద్యా నిధి పథకానికి రూపకల్పన చేసిన శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త దివంగత ఆలూరు వెంకట రమణారావును,, రమణ రావు ఆశయ సాధనకు చిన్మయ మిషన్ తోడ్పాటుతో బాలవిహార్ శిక్షణ తరగతులకు రూపకల్పన చేసిన శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస్ చరణ్ రాజీవ్, శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రతినిధులను చిన్మయ మిషన్ నిర్వాహకులను పలువురు అభినందిస్తున్నారు.

## కలెక్టర్ తమీమ్ అన్సారియాని కలిసిన ఎమ్మెల్యేలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 14)**

ఆదివారం సాయంత్రం ఒంగోలు లోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు ప్రకాశం జిల్లా నుంచి గుంటూరు జిల్లా కి బదిలీ పై వెళ్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియాని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఉడా చైర్మన్ షేక్ రియాజ్, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసారు.

## మార్కాపురం మండలంలో దొంగలు హాల్ చల్



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 14)**

మార్కాపురం మండలం రాయవరం కాలనీలోని ఓ ఇంట్లో ఆదివారం దొంగతనం జరిగింది. ఇంట్లోవాళ్లు బయటకు వెళ్లి వచ్చి చూడగా ఆలోగా దొంగలు చేతివాటం ప్రదర్శించారు. ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనం చేశారు. సుమారు రూ.3 లక్షల విలువైన వస్తువులు దొంగిలించినట్లు యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చారు.

# బాపట్ల జిల్లాలో వరదలు వస్తే ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంది

## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తాం- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్









**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 14)**

బాపట్ల జిల్లాలో అనుకొని పరిస్థితిలో వరదలు వస్తే ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి కొల్లూరు మండల కేంద్రం యంపిడిఓ ఆఫీసు నందు రేపల్లె డివిజన్ రెవిన్యూ అధికారి యన్. రామలక్ష్మి, డిపిఓ ప్రభాకర్ లతో కలసి కృష్ణ నది వరదల సుచ్చివేశానపై జిల్లా మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో అనుకొని పరిస్థితిలో కృష్ణ నది వరదలు వస్తే ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.గత సంవత్సరం లో కృష్ణ నది వరదలు వచ్చినపుడు ఎలాంటి చర్యలు చర్యలు తీసుకొన్నారు. వరదలు వస్తే ఎలాంటి సమస్యలు వస్తాయని వాటిని ముందుగానే అంచనా లు వేసుకు దానికి తగినట్టుగా జిల్లా మండల స్థాయి అధికారులు పనిచేయాలన్నారు. కృష్ణానది పరివాహ ప్రాంతము ఉన్న లంక గ్రామాలలో బొట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. పరివాక ప్రాంతంలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి బొట్లు అందుబాటులో ఉంటాయని, త్రాగునీరు భోజనాలు అన్ని ఏర్పాట్లు కూడా సకాలంలో అందజేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రజలు ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందన్నారు. జిల్లాస్థాయి అధికారుల నుంచి గ్రామస్థాయి అధికారి వరకు వరదల సూచ్చివేషన్ కు సంబంధించి సమాచారాన్ని వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. గత సంవత్సరంలో వచ్చిన వరదలను అంచనా వేసుకొని ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత శాలక అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ కొల్లూరు మండల కేంద్రం ఎంపీడీవో ఆఫీస్ నందు జిల్లాలో అనుకోని పరిస్థితులో కృష్ణ నది వరదలు వస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలని కీలకమైన శాఖల జిల్లా అధికారులు, డివిజన్, మండల స్థాయి అధికారులకు చుచనాలు ఇవ్వడం జరిగిందన్నారు. బాపట్ల జిల్లాలో వరదలు వస్తే ఎదురుకోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ప్రజలు ఎవరు భయపడవలసిన పనిలేదని ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, కృష్ణ నది పరివాహ ప్రాంతాలలో ప్రజలను సురక్ష ప్రాంతాలకు తీసుకురావడానికి బోట్లను కూడా అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు కృష్ణా నది వారధి పై నుంచి కృష్ణ నది నీటి ప్రవాహాన్ని అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్, పోలీసు, పంచాయతీరాజ్, ఇరిగేషన్, గ్రామీణ నీటి సరఫరా వైద్య ఆరోగ్య, శాఖ అధికారులు కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండలాల తహశీల్దార్లు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి శిద్దా ఇంట టీజీ వెంకటేష్ అల్పాహార విందు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 14)**

ఒంగోలు, దర్శిలోని పలు ఆర్యవైశ్య సంఘాల కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆదివారం మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఉదయం 8 గంటలకు ఒంగోలులోని మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా శిద్ధా రాఘవరావు ఇంట ఏర్పాటు చేసిన అల్పాహార విందు ఆయన స్వీకరించారు. తొలుత మాజీ మంత్రి శిద్దా రాఘవరావు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సాదరంగా ఆయనను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శిద్దా నాగేశ్వరావు, దేవకి వెంకటేశ్వర్లు, పెనుగొండ సుబ్బారాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు వీడ్కోలు పలికిన జిల్లా అధికార యంత్రాంగం














**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 14)**

ప్రకాశం జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసి గుంటూరు జిల్లా కలెక్టరుగా బదిలీపై వెళుతున్న ఏ తమీమ్ అన్సారియాకు జిల్లా అధికార యంత్రాంగం ఘన వీడ్కోలు పలికింది. ఆదివారం ఒంగోలు రిమ్స్ ఆడిటోరియంలో ఆమెకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఆమెతో కలిసి పనిచేసిన అనుభవాలను, తమకు దిశానిర్దేశం చేసిన సంగతులను ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వెల్లడించారు. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ అన్ని శాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగుల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేశానని అన్నారు. గత ఏడాది జూన్ 27న ప్రకాశం జిల్లా కలెక్టరుగా బాధ్యతలు చేపట్టిన తాను, విస్తృతంగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయడం ద్వారా జిల్లాలోని పరిస్థితిపై స్పష్టమైన అవగాహన వచ్చిందన్నారు. ఈ క్రమంలోనే బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రకాశం జిల్లాలో స్వచ్ఛంద సంస్థలతోపాటు వివిధ వర్గాలను భాగస్వాములను చేయటం ద్వారా బాల్యవివాహాలు, వెట్టి చాకిరీని నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నీటి సంరక్షణ చర్యలలో భాగంగా డ్వామా ఆధ్వర్యంలో చేపట్టిన పనులకు ప్రకాశం జిల్లాకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం కంటే కూడా ఉద్యోగులకు ఆయా విషయాలలో అవసరమైన అవగాహన కలిగించి దిశా నిర్దేశం చేయటం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలనేది తన ఆలోచన విధానమని ఆమె చెప్పారు. జిల్లాలో 14 నెలలకు పైగా కలెక్టరుగా పనిచేసిన కాలంలో ఇదే విధానాన్ని తాను అనుసరించానని తెలిపారు. జిల్లాలో ముఖ్యమంత్రి చేపట్టిన అధికారిక, అనధికారిక పర్యటనలు విజయవంతం కావడంలోనూ, విజయవాడ వరదల సమయంలో జిల్లా నుంచి అవసరమైన ఆహార పదార్థాలను పంపించడంలోనూ ప్రభుత్వ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళల పాత్రను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. అనంతరం వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అన్సారియాను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీ.ఆర్. గోపాలకృష్ణ, డిఆర్ఓ బి.చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు ప్రసంగించారు.

# అమరావతి రాజధాని అనేది దైవేచ్ఛ

### జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ పార్టీని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుంది?

### మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ యాగంటి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 14)**

ఎన్నికలకు ముందు ఒక మాట, ఎన్నికలు అయ్యాక ఒక మాట. జగన్ రెడ్డి మాటకు స్థిరత్వం లేదు. అమరావతి పరిరక్షణ ఉద్యమాన్ని జగన్ ఎంత రాక్షసంగా అణిచేయాలని చూసాడో అందరూ చూసారు అని కానీ ఇప్పుడు మళ్ళీ ఈ జె-టర్న్ తీసుకోవడం వెనుక ఇంకేదో కుట్ర ఉందని రాష్ట్ర ప్రజలు అనుకుంటున్నారు. కనీస విలువలు లేని వ్యక్తి జగన్ రెడ్డి అని విశ్వసనీయత అనే పదానికి అర్థం తెలియని జగన్ రెడ్డి రాజధానిపై ఏడాదికో మాట ఎలక్షన్‌కి ఓ విధానం చూసిన జనం జగన్మోహన్ రెడ్డి ని అవసరాన్ని బట్టి రంగులు మార్చే ఊసరవెల్లి తోటి జగన్ రెడ్డి ని పోలుస్తున్నారని యాగంటి వెల్లడించారు.రాజధాని అమరావతిపై జగన్ రెడ్డి రివర్స్ డ్రామాకు తెరతీశారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకుని అమరావతి పై మరో జగన్నాటకానికి తెర తీశాడు. అని ఏరు దాటాక తెప్ప తగలేసే రకం జగన్‌రెడ్డిది అని 2019 ఎన్నికల సమయంలో అమరావతే రాజధాని అని, తన నివాసం ఇక్కడే ఉందని ప్రజలను నమ్మబలికాడన్నారు. అధికారంలోకి రాగానే, మాట మార్చేసి మూడు రాజధానులంటూ మూడు ముక్కలాటకు తెర తీశాడు జగన్మోహన్ రెడ్డి అని వెల్లడించారు. అయిదేళ్లలో ఏ ఒక్క ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుండా, రాజధాని లేని రాష్ట్రానిగా ఏపీని భ్రష్టు పట్టించాడరన్నారు. అమరావతిని స్మశానమని, మునిగిపోయే ప్రాంతమని చులకన చేసి జగన్ రెడ్డి సహా వైసీపీ నాయకులంతా మాట్లాడారన్నారు.ఆంధ్రుల చిరకాల కలయిన అమరావతి కోసం భూములిచ్చిన రైతులను, మహిళలను పెయిడ్ ఆర్టిస్టులంటూ హేళన చేశారన్నారు.వారిని నిర్బంధాలకు గురిచేస్తూ, పోలీసులతో కొట్టించారన్నారు.జగన్ రెడ్డి అరాచక పాలనతో విసిగిపోయిన యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఛీ కొట్టి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. నిన్నగాక మొన్న తన నీలి మీడియాలో అమరావతి వేశ్యల నగరమంటూ సభ్య సమాజం సిగ్గుపడేలా తప్పుడు మాటలు ఆడించారన్నారు. ఇన్ని విధాలా అమరావతిపై విషంకక్కిన జగన్ రెడ్డి ఇపుడు రాజధానికి అనుకూలమంటూ చెప్పడం మరో జగన్నాటకానికి తెర తీయడమేనన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికిని కాపాడుకోడానికి జగన్ రెడ్డి ఆడుతున్న రివర్స్ డ్రామా అని వెల్లడించారు..అయితే కాళ్లు పట్టుకోవడం, లేకుంటే జుట్టు పట్టుకోవడం జగన్ రెడ్డి కు అలవాటేనన్నారు.ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి దైవ నిర్ణయమని (దైవేచ్ఛ) సాక్షాత్తు దేశ ప్రధాని నరేంద్ర మోడీ భూమి పూజ చేసిన ప్రాంతమని ఆంధ్ర రాష్ట్ర ఐదు కోట్ల ప్రజల కలల రాజధాని అని జగన్మోహన్‌రెడ్డి గాని వైసీపీ పార్టీ గాని అమరావతిలో గడ్డి పరక కూడా పీకలేరని మూడు రాజధానులను డ్రామా చేసినా వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అండ్ వైసీపీ నాయకులు నేడు అమరావతి రాజధానిని అంటున్నారని వాళ్ళు అవునన్నా కాదన్నా ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతిని శిలాశాసనుమని యాగంటి వెల్లడించారు. జగన్‌రెడ్డి ఎన్ని రివర్స్ డ్రామాలు ఆడినా ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, తమ కలల రాజధాని సాకారమవుతుందని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని యాగంటి మల్లికార్జున రావు స్పష్టం చేశారు. దేవుళ్ళు పాలించిన అమరావతిని ఇంచు కూడా కదల్చలేరని జగన్మోహన్‌రెడ్డి అమరావతిని ఏమి చేయలేరని ఆంధ్ర రాష్ట్ర ఐదు కోట్ల ప్రజానీకం కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగం ఈ ఆంధ్ర రాష్ట్రం మరువదని 2029 ఎలక్షన్ లోపల అమరావతికి లక్షల కోట్లు పెట్టుబడులు, విద్యాసంస్థలు, మెడికల్ కాలేజీలు, యూనివర్సిటీలు, ఐటి కంపెనీలు, నేషనల్ హైవే రోడ్లు, రైల్వే కనెక్టివిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వంటివి పూర్తిస్థాయిలో అమరావతికి వస్తున్నాయని యాగంటి మల్లికార్జునరావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిక్కకొండలు, బొట్టు కోటేశ్వరరావు, దుర్భాగుల ప్రసాదరావు, పిన్నంశెట్టి కృష్ణ, రఫీ, గుండాల శ్రీను, మస్తాన్‌రావు, దుర్గారావు, తదుపరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**
**బసిరెడ్డిపాలెంలో రూ.14.67 లక్షలతో సి.సి రోడ్ల ప్రారంభం**
**గుడ్లూరు పంచాయతీలో రూ.50 లక్షల నిధులతో రోడ్లు, కాలువల పనులకు శంకుస్థాపన**
**సీఎం సహాయనిధి కింద లబ్ధిదారులకు రూ.1.14 లక్షల చెక్కుల పంపిణీ**
**మొదటి దశలో రూ.20 కోట్లు, రెండో దశలో రూ.17 కోట్ల**
**ఎంజీఎన్ఆర్జీఈఎస్ పనులకు నిధులు విడుదల**
**అభివృద్ధి పనుల నాణ్యతపై రాజీ లేదు**
**అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు**
**మంత్రి నారా లోకేష్ సహకారంతో కందుకూరు త్వరలో పారిశ్రామిక వాడగా అభివృద్ధి ఎమ్మెల్యే ఇంటూరి**
**గ్రామాల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**
**కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 14)

గుడ్లూరు మండలం బసిరెడ్డిపాలెం గ్రామంలో శనివారం ఉదయం రూ.14.67 లక్షలతో నిర్మించిన సి.సి రోడ్లను ప్రారంభ కార్యక్రమంలో, గుడ్లూరు పంచాయతీలో రూ.50 లక్షల నిధులతో ఇంటర్నల్ సి.సి రోడ్లు , మెయిన్ రోడ్డు సైడ్ కాలువ పనులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతోందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఎంజిఎన్ఆర్జిఈఎస్ నిధులతో కందుకూరు నియోజకవర్గంలో మొదటి దశలోనే రూ.20 కోట్ల పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. రెండో దశలో రూ.17 కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయని వివరించారు. బసిరెడ్డిపాలెంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు లబ్ధిదారులు బోయిన పరిశుద్ధం, పాతపాటి ధనమ్మలకు సీఎం సహాయనిధి కింద రూ.1.14 లక్షల చెక్కులను గ్రామస్తుల సమక్షంలో ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ లేకుండా పని చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గత ఎన్నికల్లో గుడ్లూరు ప్రజలు తనను మెజారిటీతో గెలిపించారని గుర్తుచేసుకున్న ఆయన, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తానని చెప్పారు. గుడ్లూరు పంచాయతీ లో జరిగే అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. కందుకూరు నియోజకవర్గం త్వరలో పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందబోతోందని, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సహకారంతో ఈ ప్రాంతంలో భారీ పరిశ్రమలు రాబోతున్నాయని, వాటి ద్వారా వచ్చే ప్రతిఫలాలు మొదటిగా గుడ్లూరు మండల ప్రజలకు దక్కుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకి బసిరెడ్డిపాలెం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గుడ్లూరు మండల కేంద్రంలో శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పూలమాలవేసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయభాస్కర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ డిఈ చంద్రమౌళి, మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు కర్నాటి మల్లికార్జున రెడ్డి, డేవిడ్, ఉన్నం వెంకటేశ్వర్లు, నరాల మాలకొండరెడ్డి, పువ్వాడి వేణు, రావూరి వేణు, పాలకుర్తి శంకర్, చెన్నారెడ్డి వరమ్మ, దామా వెంకటేశ్వర్లు, మేకపోతులు రాఘవులు, చుండూరు ప్రసాద్, జొన్నలగడ్డ వరమ్మ, చిత్తారి మల్లికార్జున, మేకల మాల్యాద్రి, గద్దగుంట శీను, పోలుగంగు కృష్ణ, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# కరేడు రైతుల కోసం ఆమరణ నిరాహారదీక్ష













**టిడిపి అధికారంలోకి రాకముందే కరేడు నుంచి అవినీతికి బీజం పడింది**
**పోలీసులను అడ్డం పెట్టుకొని దౌర్జన్యాలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు**
**గతంలో సేకరించిన లక్షల ఎకరాల్లో ఎన్ని పరిశ్రమలు, ఉద్యోగాలు వచ్చాయో చెప్పగలరా?**
**కరేడు రైతు ఉద్యమంలో రాష్ట్రంలోని ప్రతి రైతూ పాల్గొనాలి**
**చంద్రబాబూ... రైతులతో చర్చకు సిద్దమా?**
**ఇండోసోల్ కంపెనీని దోపిడీ దొంగ అన్న టిడిపి నేతలే ఇప్పుడు వేల ఎకరాలు కట్టబెట్టడం సిగ్గుచేటు**
**కరేడు గ్రామ సభలో బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ భావోద్వేగ ప్రసంగం**





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 14)**

కరేడులో రైతుల భూములను లాక్కునేందుకు ప్రయత్నం చేస్తే గ్రామ నడిబొడ్డున రైతులతో కలిసి ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ప్రకటించారు. ఆదివారం కరేడులో జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగ ప్రసంగం చేశారు. అన్యాయానికి గురవుతున్న రైతుల పక్షాన పోరాటం చేసేందుకు పోలీసులు అనుమతి ఇవ్వకపోతే కోర్టులు నుంచి అనుమతి తీసుకొని రావాల్సి వచ్చిందన్నారు. బాధితులకు అండగా నిలిచే హక్కును ప్రజాస్వామ్యం కల్పించినా అందుకు అనుమతి ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. పోలీసులను ప్రజల భద్రతకు, స్వేచ్ఛా వాయువులు పీల్చేందుకు ఉపయోగించాల్సింది పోయి దోపిడీ దారులు, అరాచక శక్తులకు అండగా నిలిచేందుకు ఈ ప్రభుత్వం వినియోగించడం దారుణమన్నారు. పోలీసులు ప్రజలకు శాంతియుత జీవనం అందించేందుకే ఉద్యోగంలో చేరారని, అలా కాకుండా ప్రజా వ్యతిరేక విధానాలకు వినియోగిస్తే వారు కూడా తిరగబడాలని పిలుపునిచ్చారు.

## సెంటు భూమిని కూడా తీసుకోలేరు

కరేడు రైతుల నుంచి బలవంతంగా సెంటు భూమిని కూడా తీసుకోలేరని రామచంద్రయాదవ్ హెచ్చరించారు. కరేడు గ్రామం చుట్టూ ఎంతో మంది దేవుళ్లు ఉన్నారన్నారు. శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి వారితో పాటు 15 మంది వరకు గ్రామ దేవతలు, దేవుళ్లు వేంచేసి ఉన్నారన్నారు. అలాంటిది ఎవరో ఓ అనామకుడు వచ్చి గ్రామాన్ని ఖాళీ చేయిస్తారంటే ఎలా నమ్ముతారని గ్రామస్తులను ప్రశ్నించారు. గ్రామానికి దేవుళ్ల అండ మెండుగా ఉందని, ఎవరూ ఏమీ చేయలేరని ధైర్యాన్నిచ్చారు.

భూసేకరణ చేసిన లక్షల ఎకరాల్లో ఎన్ని కంపెనీలు పెట్టారు? ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు?

రాష్ట్రంలో ప్రభుత్వం మారినప్పుడల్లా సెజ్ లను, పరిశ్రమల స్థాపన కోసం భూములను బలవంతంగా లాక్కోవడం పరిపాటిగా మారిందని రామచంద్రయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు తీసుకున్న లక్షలాది ఎకరాల భూముల్లో ఎన్ని కంపెనీలు వచ్చాయో లెక్క చెప్పాలన్నారు. అలాగే ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో కూడా సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. భూములను పరిశ్రమల పేరుతో తీసుకొని దోపిడీకి పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. కావలి సెజ్ కోసం తీసుకున్న భూముల్లో ఎన్ని ఎకరాల భూముల్లో పరిశ్రమలు పెట్టారో సమాధానం చెప్పగలరా? అని ప్రభుత్వాలను ప్రశ్నించారు.

## కరేడు రైతులకు రాష్ట్రంలోని ప్రతి రైతు మద్దతివ్వాలి...

బలవంతంగా భూములను లాక్కునేందుకు ప్రయత్నిస్తే ఒక్కటై ఉద్యమించిన కరేడు రైతుల ఐకమత్యం ఎంతో మందికి స్ఫూర్తి దాయకమని రామచంద్రయాదవ్ కొనియాడారు. పోలీసులను పంపించి ఎన్ని భయభ్రాంతులకు గురి చేసినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా పోరాటం చేయడం నిజంగా అభినందనీయమన్నారు. కరేడు రైతులకు రాష్ట్రంలోని ప్రతి రైతూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. నేడు కరేడు కదా అని సైలెంట్ గా ఉంటే రేపు మీదాక రారని గ్యారెంటీ ఏంటని ప్రశ్నించారు. ఇది కరేడు సమస్య కాదని, రైతుల సమస్య అని రామచంద్రయాదవ్ తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని రైతులంతా ఏకమై కరేడు రైతులకు మద్దు ఇవ్వాలని పిలుపునిచ్చారు. నాడు గజదొంగ అన్నారు. నేడు భూములు కట్టబెట్టారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇండోసోల్ కంపెనీని చంద్రబాబు సహా కొందరు టిడిపి నేతలు గజదొంగలుగా అభివర్ణించారని, కానీ అధికారంలోకి రాగానే వారిపై ప్రేమ పుట్టుకు వచ్చిందని ఎద్దేవా చేశారు. వైసిపి హయాంలో ఇండోసోల్ కంపెనీ యజమాని అయిన విశ్వేశ్వరరెడ్డికి వందల కోట్ల కాంట్రాక్టులు కట్టబెట్టారని టిడిపి నేతలు ప్రచారం చేశారన్నారు. అలాంటిది అధికారంలోకి రాకముందే చంద్రబాబు నాయుడు కరేడు నుంచి అవినీతికి బీజం వేశారన్నారు. 2024 జనవరిలో 40 కోట్ల రూపాయలు ఎలక్ట్రోరల్ బాండ్లు రూపంలో ఇండోసోల్ కంపెనీ నుంచి తీసుకున్నారని విమర్శించారు. ఇటీవల కేంద్రమంత్రిని కలిసిన సందర్భంలో భూసేకరణ అంశం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశమని స్పష్టం చేశారని గుర్తు చేశారు. స్టీల్ ప్లాంట్ రైతుల దుస్థితే నిదర్శనం విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ఎంతో మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారన్నారు. దాదాపు 15వేల మంది రైతులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# దర్శిలో అంగరంగ వైభవంగా జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకారోత్సవం











(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 14)

దర్శి పట్టణంలో అంగరంగ వైభవంగా ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం అతిరథ మహారధుల నడుమ జరిగింది. దర్శి పట్టణంలో అద్దంకి రోడ్డు నందు గల శ్రీ పద్మావతి శ్రీనివాస కళ్యాణ మండపం నందు ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన భారీ సభలో టీజీ వెంకటేష్, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా బొగ్గవరపు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా ముప్వల శ్రీనివాసులు, కోశాధికారిగా రావికింది నరసింహారావు, అదనపు ప్రధాన కార్యదర్శిగా మోదదుగు వెంకటేశ్వర్లు, వాసవి సేవాదళ్ అధ్యక్షులుగా అమరా భాను ప్రకాష్, ప్రధాన కార్యదర్శి దేవతి ఈశ్వర్ సాయి, కోశాధికారిగా నేరెళ్ల సురేష్, యువజన సంఘం అధ్యక్షులుగా పందిటి హరీష్, ప్రధాన కార్యదర్శిగా ఒగ్గు ప్రదీప్ కుమార్, కోశాధికారిగా గార్లపాటి కృష్ణ, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గా సింగంశెట్టి మల్లి, మీడియా చైర్మన్‌గా డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, లీగల్ చైర్మన్ గా మోటుమల్లి బలరాం, నూతన కార్యవర్గం, ఉపాధ్యక్షులు కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు ఒక నాయకుడుగా ఎదగాలని అన్నారు. ఆర్యవైశ్యులకు ఏ సహాయ సహకారం కావాలన్నా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తన కంపెనీలో అవకాశం ఉన్నంతవరకు ఆర్యవైశ్యులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని, తన కుమారుడు మంత్రి టీజీ భరత్ ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తానని అన్నారు.

మాజీ మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ ఈ రోజు ఈ ప్రమాణస్వీకారం మహోత్సవంలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందని కేవలం పదవి తీసుకోవటమే కాకుండా సేవ చేయాలని అన్నారు. విజయవాడలో నూతనంగా నిర్మించే మహాసభ భవనానికి తన వంతు 25 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, టిడిపి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అంటే మంచి మనసుకలవరని,నిరంతరం సేవా కార్యక్రమాల్లో దైవ కార్యక్రమాల్లో ఉంటారని వారికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని అన్నారు. అంతకుముందు పొదిలి రోడ్డు నుంచి కళ్యాణ మండపం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. విచ్చేసిన అతిథులను ఘనంగా సన్మానించారు. అతిథులందరూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్ని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులను నూతన కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు పెనుగొండ సుబ్బరాయుడు,కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర వాసవి సేవా అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు శిద్దా లక్ష్మీ పద్మావతి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొప్పురావూరి రజిని, మహాసభ కోఆర్డినేటర్ ఇల్లూరు లక్ష్మయ్య, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తట్టపర్తి వాసు, మాజీ ప్రధాన కార్యదర్శి జలదంకి వెంకటకృష్ణారావు, మహాసభ ఉపాధ్యక్షులు చలువాది బదరీ నారాయణ, అన్ని మండలాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, జిల్లా ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్కాపురంలో బిజెపి కార్యవర్గ సమావేశం







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టెంబర్ 14)

మార్కాపురం నియోజకవర్గంలో బిజెపి కార్యవర్గ సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. మార్కాపురం టౌన్ అధ్యక్షుడు పి. ఆంజనేయులు అధ్యక్షతన, అసెంబ్లీ కన్వీనర్ పి.వి. కృష్ణారావు ప్రధాన సూచనలతో ఈ సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పొదిలి మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, నాయకుడు యుద్ధం మహేష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని 15 రోజులపాటు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చేరువ కావాలి. గ్రామ గ్రామానికి వెళ్లి బిజెపి సభ్యులను, కార్యకర్తలను సమగ్రమైన విధంగా ఏర్పాటు చేసుకోవాలి. మోడీ అమలు చేస్తున్న పథకాల విజయాలు, జీఎస్టీ వంటి సంస్కరణలు దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నాయి అని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శాసనాల సరోజినీ, ఎం. చిన్నయ్య, బిజెపి మైనార్టీ జిల్లా కో-కన్వీనర్ ఎస్.డి. ఖాదర్ బాషా, మార్కాపురం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ప్రవీణ్, మార్కాపురం రూరల్ బీసీ సెల్ అధ్యక్షుడు గుమ్మ రాఘవేంద్ర, కొనకలమిట్ల అధ్యక్షుడు సురేష్, తర్లపాడు అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, పొదిలి మండల యూత్ అధ్యక్షుడు ఎస్.కే. రఫీతో పాటు సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నూతక్కి నాగేశ్వరరావు, కిరణ్ కుమార్, చిట్టెం శెట్టి శ్రీనివాసులు, సతీష్, శివప్రసాద్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, శ్రీనివాసులు, రాజు యాదవ్, రామ్నాథ్, సుజాత, నారాయణమ్మ తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వారా మోడీ పథకాలపై మరింత అవగాహన కల్పించడం, పార్టీ బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ చూపించాల్సిన అవసరాన్ని స్పష్టంగా తెలిపారు.

# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పొదిలి శాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 14)

ఆదివారం ఉదయం స్థానిక ఎస్‌వికెపి డిగ్రీ కళాశాల ఎదురుగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఇటీవల నూతనంగా కార్యాలయాన్ని ప్రారంభించిన భవనంలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ విద్యాసంస్థలలో ప్రతిభావంతమైన, విద్యా రంగంలో విశేష కృషి చేసిన ఉత్తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులను ఘనంగా శాలువ, మెమెంటోతో సన్మానించారు. ఈ వేడుకలో ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో గురువుల మార్గదర్శకత్వం అపూర్వమని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మానవతా సంస్థ ప్రతినిధులు, విద్యాసంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల కోలాటం కూచిపూడి నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ డీఈఓ మామిళ్ళపల్లి శ్రీనివాసరెడ్డి, పొదిలి బాయ్స్ హైస్కూల్ హెచ్‌ఎం కరీమున్ బీబీ, మానవత అధ్యక్షులు వెలిశెట్టి వెంకటేశ్వర్లు (శ్రావణి), గౌరవ చైర్మన్ ముప్వల పార్థసారథి, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, ఎడ్యుకేటర్ బివి రెడ్డి, ఉపాధ్యక్షుడు పైడిమర్రి శ్రీను, హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్, ఉడుముల పిచిరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జి అశోక్ బండి, మహిళ డైరెక్టర్‌లు కిరణ్మయి, వరికూటి శిరీష, వరికుంట్ల వినోద్ రాజ్, భూమా సుమంత్, ఎద్దు నగేష్, తదితరులు పాల్గొన్నారు.








# 300 మందికి వైద్య పరీక్షలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 14)

మద్దిపాడు మండలం, ఇనమనమెళ్ళూరు గ్రామంలో ఇనమన ఫౌండేషన్ ప్రారంభోత్సవ సందర్భంగా, ఇనమన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో యెనుముల వెంకట రామి రెడ్డి ఇంటి వద్ద, బాల కోటి రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా, యెనుముల సుధాకర్ రెడ్డి నేతృత్వంలో ఉపాస్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్, ఒంగోలు, ఎన్ అండ్ ఎన్ దంత వైద్య శాల సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. వైద్య శిబిరం నందు సుమారు 300 మందికి బిపి, షుగర్, ఈ సి జి, పి ఎఫ్ టి , దంత వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. మెగా వైద్య శిబిరం నందు ఉపాస్ హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ప్రకాష్ చవల, ఎముకలు కీళ్లు మరియు జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, డాక్టర్ గోనుగుంట్ల శ్రీనివాస్ డయాబెటాలాజిస్ట్, సాధారణ వ్యాధుల వైద్య నిపుణులు, డాక్టర్ ఎస్ రాధ ప్రసూతి మరియు స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు, డాక్టర్ టి మురళి క్రిష్ణా రెడ్డి ప్రముఖ దంత మరియు మ్యాక్సిల్లోఫేసియల్ సర్జన్ పాల్గొన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వారిని పరిశీలించి అవసరమైన మందులు ఉచితంగా అందించారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి నెల రోజుల పాటు ఉచిత ఓ పి , నిర్ణీత పరీక్షలపై రాయితీ ఇస్తున్నట్టు మరియు ముఖ్యంగా సాధారణ మరియు మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించుట కొరకు ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్ నందు యెన్ టి ఆర్ వైద్య సేవ, ఈ హెచ్ ఎస్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నట్టు ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అనపర్తి శ్రీనివాస తెలియచేసారు. వైద్య శిబిరం నందు ఇనమన ఫౌండేషన్ వ్యవస్థాపన మరియు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం యెనుముల సుధాకర్‌రెడ్డి, ఎంవి రామిరెడ్డి (రాంకీ ఫౌండేషన్), బి బ్రహ్మానందరెడ్డి, పుల్లారెడ్డి నిర్వహించారు. ఇనమనమెళ్ళూరు గ్రామ ప్రముఖులు గంగిరెడ్డి, శేషి రెడ్డి, కోటి రెడ్డి, అరుణ, ఏడుకొండలు, ఉపాస్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఆనంద్ కుమార్, పి ఆర్ ఓ రాము పోలినేని, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.